# ప్రభాత సూర్య

www.suryaa.news

తెలుగు జాతీయ దిన పత్రిక

వేల రూ.5/ - పేజీలు : 8 శుక్రవారం 20 జూన్ 2025 సంపుటి: 01, సంచిక : 44

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



విలేకరులు కావలెను

సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.

96667 32777

ప్రభాత సూర్య

www.suryaa.news


# బనకచర్లను అడ్డుకోండి



**మళ్లీ తెరపైకి ఇచ్ఛంపల్లి-సాగర్**

కేంద్రమంత్రి సీఆర్ పాటిల్ ముందు సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ ప్రతిపాదన

- తెలంగాణ ప్రయోజనాలకు ఈ ప్రాజెక్టుతో విఘాతం
- ఎలాంటి అనుమతులు, ఆర్థిక చేయూతనివ్వొద్దు
- పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రమంత్రి సీఆర్ పాటిల్‌కు సీఎం రేవంత్, ఉత్తమ్ ఫిర్యాదు
- గోదావరిలో 1,000, కృష్ణాలో 500 టీఎంసీల వినియోగానికి ఎన్‌వోసీ ఇవ్వండి
- పాలమూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, తుమ్మిడిహెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులు, అన్ని అనుమతులు మంజూరు చేయండ

సూర్య న్యూఢిల్లీ

తెలంగాణ ప్రయోజనాలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న గోదావరి-బనకచర్ల ప్రాజెక్టు ప్రీఫీజబిలిటీ నివేదికను తిరస్కరించాలని కేంద్ర జల్‌శక్తి మంత్రి సీఆర్ పాటిల్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదలశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. బనకచర్ల ప్రాజెక్టు విషయంలో గోదావరి జల వివాదాల ట్రిబ్యునల్-1980 (జీడబ్ల్యూడీటీ), ఏపీ పునర్విభజన చట్టం-2014లకు విరుద్ధంగా ఏపీ ప్రభుత్వం వ్యవహరిస్తోందని చెప్పారు. ఢిల్లీలోని శ్రమశక్తి భవన్‌లో జల్‌శక్తి మంత్రి పాటిల్, ఆ శాఖ కార్యదర్శి - మిగతా2లో



## ఎయిరిండియా బ్లాక్‌బాక్స్ విదేశాలకు..

- అహ్మదాబాద్ ప్రమాదంలో 198 మృతదేహాల అప్పగింత
- విమాన శకలాలు, తోకభాగం ఇంకా ఘటనా స్థలిలోనే




## అమెరికా విద్యార్థి వీసాల జారీ మళ్లీ షురూ

- అమెరికా చదువుల కోసం ఎదురుచూస్తున్న విదేశీ విద్యార్థులకు అగ్రరాజ్యం శుభవార్త
- సామాజిక మాధ్యమాల వెట్టింగ్ తప్పదు
- విదేశీ విద్యార్థులు 15% కంటే తక్కువ ఉన్న విద్యాసంస్థల ఎంపికకు ప్రాధాన్యం!

### మావోయిస్టులకు సహకరించినట్లు

# ఆధారాలేంటి?



- వారిపై కేసులేం నమోదు కాలేదు కదా..!
- ఫోన్ల అక్రమ ట్యాపింగ్‌పై ప్రభాకర్‌రావుకు సిట్ ప్రశ్నలు

సూర్య హైదరాబాద్

ఫోన్ అక్రమ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావును ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విడతలవారీగా విచారిస్తోంది. ఇప్పటికే మూడు విడతలుగా విచారించగా.. గురువారం నాలుగోసారి సుదీర్ఘంగా మాట్లాడింది. ఉదయం 11 గంటల సమయంలో సిట్ కార్యాలయానికి చేరుకున్న ఆయన్ను ఎనిమిదిన్నర గంటలకుపైగా ప్రశ్నించింది. 2023 శాసనసభ ఎన్నికలకు ముందు రాజకీయనేతలు, ఐఏఎస్‌లు, వ్యాపారవేత్తలు, - మిగతా2లో

## తక్కువ పంట కాలం.. అధిక దిగుబడి

- కొత్తగా సన్నరకం వరి వంగడాలను అభివృద్ధి చేసిన వ్యవసాయ విశ్వవిద్యాలయం
- నాణ్యమైన వంగడాలను అందుబాటులోకి తెస్తున్న వరి పరిశోధన కేంద్రాలు






## కొత్తగా 25 స్టార్ హొటళ్లు!

- ఐటీ కారిడార్, విమానాశ్రయం, జీనోమ్ వ్యాలీ ప్రాంతాల్లో ఏర్పాటుకు ప్రణాళిక
- ఇప్పటికే పలు సంస్థల ఒప్పందాలు
- 2032 నాటికి కొత్తగా ఐదు వేలకుపైగా గదులు అందుబాటులోకి

### సైనిక చర్యపై రెండు వారాల్లో

## ట్రంప్ నిర్ణయం

- వైట్‌హౌస్ కీలక ప్రకటన..
- ఈ యుద్ధంలోకి అగ్రరాజ్యం అమెరికా ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది
- అణు కార్యక్రమాన్ని బూచిగా చూపి ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టేందుకు సిద్ధమవుతోంది.



## టీవీలకు కనెక్ట్ అవుతున్నారు!

- 3 కోట్లకు చేరిన కనెక్టెడ్ టీవీల సంఖ్య..
- ఏడాదిలో 30 శాతం పెరిగిన వైనం
- కొత్తగా తోడైన 3.5 కోట్ల వీక్షకులు..
- పూర్తి డిజిటల్ టీవీ వీక్షకులు 23%

# రేవంత్‌కు బేసిన్ల కంటే బ్యాగుల మీదే నాలెడ్జి ఎక్కువ

- నదుల బేసిన్లపై కనీస అవగాహన లేకుండా మాట్లాడారు
- బనకచర్ల ప్రాజెక్టు ఏ నది బేసిన్‌లో కడుతున్నారో తెలియకపోతే ఎలా?
- మాజీ మంత్రి హరీశ్‌రావు ధ్వజం
- ఏపీ జలదోపిడీ, అక్రమ ప్రాజెక్టులు అడ్డుకోవడం చేతకాక అబద్ధాలు చెబుతున్నారు
- తెలంగాణ హక్కులను ఏపీకి, చంద్రబాబుకు రాసిస్తే ప్రజలు ఊరుకోరు



సూర్య హైదరాబాద్

'ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నదుల బేసిన్‌ల గురించి బేసిక్ నాలెడ్జ్ (కనీస అవగాహన) లేకుండా మాట్లాడారు. బేసిన్ (పరివాహక ప్రాంతం)ల కంటే కూడా బ్యాగుల మీదే నాలెడ్జి బాగా ఉన్నట్లు ఉంది. నదీ పరివాహక ప్రదేశాల గురించి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తమ అజ్ఞానాన్ని బయటపెట్టుకుంటూ రాష్ట్రం పరువు తీశారు..' అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి టి.హరీశ్‌రావు ధ్వజమెత్తారు. గోదావరి-బనకచర్లపై ఏపీ ప్రభుత్వం గత ఆరు నెలలుగా కేంద్ర మంత్రుల ను కలుస్తూ అనుమతులు కోరుతుంటే, కనీసం ఆ ప్రాజెక్టు ఏ నది బేసిన్‌లో కడుతున్నారో కూడా సీఎం రేవంత్‌రెడ్డి తెలుసుకోకపోవడం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. 'రేవంత్‌రెడ్డి అవగాహన లేకుండా మాట్లాడారు. అంతులేని అజ్ఞానంతో మూర్తీభవించిన మూర?త్వంతో మాట్లాడారు. దేవాదుల ఏ బేసిన్‌లో ఉందో తెలియదు. బనకచర్ల ఏ బేసిన్‌లో కడుతున్నారో తెలియదు. ఇవేవీ తెలుసుకోకుండా సీఎం ఏం చేస్తున్నట్లు..?' అంటూ మండిపడ్డారు. గురువారం తెలంగాణ భవన్‌లో పార్టీ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలతో కలిసి ఆయన - మిగతా2లో

### 54 ఉన్నత విద్యాసంస్థలకు

# గ్లోబల్ గుర్తింపు




- క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్-2026లో భారత్ కొత్త రికార్డు
- వరుసగా 14వ సంవత్సరం 'ఎంఐటీ'టాప్..
- ఆ తర్వాత స్థానాల్లో ఇంపీరియల్ కాలేజ్ లండన్.. అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం
- ప్రపంచ 123వ ర్యాంకుతో దేశంలో ఐఐటీ ఢిల్లీ టాప్.... 118 నుంచి 129కి పడిపోయిన ఐఐటీ బాంబే ర్యాంకు
- ఐఐటీ మద్రాస్, ఐఐటీ ఖరగ్‌పూర్ ర్యాంకుల్లో పురోగతి
- ఐఐటీ హైదరాబాద్‌కు 664వ ర్యాంకు..
- ప్రధాని మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ హర్షం

ప్రభాత సూర్య
www.suryaa.news
తెలుగు జాతీయ దిన పత్రిక



# బనకచర్లను అడ్డుకోండి

-మొదటిపేజీ తరువాయి

దేబశ్రీ ముఖర్జీ, ఇతర ఉన్నతాధికారులతో రేవంత్, ఉత్తమ్‌తోపాటు ఎంపీలు మల్లురవి, రఘువీర్ రెడ్డి, నీటి పారుదల శాఖ కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్ గురువారం సమావేశమయ్యారు. బనకచర్ల అనుమతుల విషయంలో కేంద్ర ఆర్థిక శాఖ, పర్యావరణ శాఖ వ్యవహరిస్తున్న తీరుతో తెలంగాణ ప్రజలు, రైతుల్లో ఆందోళన నెలకొందని వివరించారు. గోదావరి వరద జలాల ఆధారంగా బనకచర్ల ప్రాజెక్టు ప్రతిపాదిస్తున్నామని ఏపీ చెబుతోందని.. జీడబ్ల్యూడీటీ%-%1980లో వరద జలాలు, మిగులు జలాల ప్రస్తావనే లేదన్నారు.

2014 ఏపీ పునర్విభజన చట్టం ప్రకారం ఏ రాష్ట్రంలోనైనా నూతన ప్రాజెక్ట్ నిర్మించాలనుకుంటే ముందు ఆ నదీ యాజమాన్య బోర్డు, కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ), జల్‌శక్తి మంత్రి అధ్యక్షతన రాష్ట్రాల ముఖ్యమంత్రులు సభ్యులుగా ఉండే అపెక్స్ కౌన్సిల్‌లో చర్చించి అనుమతి పొందాలని, అయితే బనకచర్ల విషయంలో ఏపీ వీటన్నింటిని ఉల్లంఘిస్తోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం, జల్‌శక్తి శాఖ తక్షణమే జోక్యం చేసుకొని బనకచర్ల ప్రాజెక్ట్ ముందుకెళ్లకుండా చూడాలని రేవంత్ రెడ్డి, ఉత్తమ్ కోరారు.

**వరద నిజమైతే ఇచ్చంపల్లి%-%సాగర్ అనుసంధానంపై చర్చిద్దాం**

సీడబ్ల్యూసీ పరిధిలోని సాంకేతిక సలహా మండలి నుంచి అనుమతులు పొందకుండానే వరద జలాల పేరుతో పోలవరం కింద పురుషోత్తపట్నం, వెంకటనగరం, పట్టిసీమ, చింతలపూడి ఎత్తిపోతల పథకాలను ఏపీ చేపట్టిందని కేంద్ర మంత్రి పాటిల్‌కు రేవంత్, ఉత్తమ్ వివరించారు. గోదావరి అవార్డు ప్రకారం పోలవరం డిజైన్లు మార్పు చేసిందని, పర్యావరణ అనుమతులకు విరుద్ధంగా పనులు చేపడుతోందని, తాము అభ్యంతరాలు లేవనెత్తినా పనులు కొనసాగిస్తూనే ఉందని చెప్పారు. గోదావరిలో వరద జలాలున్నాయని నిజంగా ఏపీ భావిస్తుంటే పోలవరం%-%బనకచర్లకు బదులు, కేంద్రం నిధులు ఇచ్చే ఇచ్చంపల్లి%-%నాగార్జున సాగర్ అనుసంధానం ద్వారా పెన్నా బేసిన్‌కు నీళ్లు తీసుకెళ్లే విషయంలో చర్చకు తాము సిద్ధమని చెప్పారు. తెలంగాణ ప్రయోజనాల విషయంలో తాము ఎట్టిపరిస్థితుల్లో రాజీపడబోమని, అన్ని వేదికల ద్వారా సమస్యల పరిష్కారానికి ప్రయత్నిస్తామని తెలిపారు. కేంద్రం స్పందన సానుకూలంగా లేకపోతే సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని సీఎం స్పష్టం చేశారు.

**1,500 టీఎంసీలను వాడుకునేలా..**

‘ తెలంగాణకు గోదావరి నదిలో 1,000 టీఎంసీలు, కృష్ణా నదిలో 500 టీఎంసీలు మొత్తంగా 1,500 టీఎంసీల నీటి వినియోగానికి కేంద్ర జల్‌శక్తి శాఖ, ఏపీ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) జారీ చేయాలని, దానికి కేంద్రం ఆమోదం తెలపాలని సీఆర్ పాటిల్‌కు రేవంత్ విజ్ఞప్తి చేశారు. 1500 టీఎంసీల నీటితో కోటి న్నర ఎకరాలకు నీరు అందుతుందని, ఆ తర్వాత ఏపీ చేపట్టే ప్రాజెక్టుల అనుమతుల ప్రక్రియను పరిశీ లిస్తే తమకు ఎటువంటి అభ్యంతరం లేదన్నారు.

‘ ఏపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రాజెక్టులకు అనుమతుల ప్రక్రియలో సత్వరం స్పందిస్తూ తెలంగాణ ప్రాజెక్టుల విషయంలో మాత్రం అలసత్వం ప్రదర్శించడం తగదని సీఎం రేవంత్ అన్నారు. ఈ వైఖరితో ఇరు రాష్ట్రాల మధ్య అపోహలు, ఇబ్బందికర పరిస్థితులు తలెత్తుతున్నాయన్నా రు. పాలమూరు%-%రంగారెడ్డి, సమ్మక్క%-%సారక్క, తుమ్మిడి హెట్టి ప్రాజెక్టులకు నీటి కేటాయింపులతోపాటు అన్ని రకా ల అనుమతులు వెంటనే మంజూరు చేయాలని కోరారు.

‘ గంగా, యమునా నదుల ప్రక్షాళనకు నిధులిచ్చినట్లే మూసీ పునరుజ్జీవానికి నిధులు కేటాయించాలని కేంద్ర

# మళ్లీ తెరపైకి ఇచ్చంపల్లి-సాగర్

న్యూఢిల్లీ

గోదావరి వరద జలాలను కృష్ణా బేసిన్‌కు తరలించేందుకు ఆంధ్రప్రదేశ్ చేపట్టిన పోలవరం-బనకచర్ల ప్రాజెక్టును పూర్తిగా వ్యతిరేకిస్తున్న తెలంగాణ.. గతంలో కేంద్రం ప్రతిపాదించిన ఇచ్చంపల్లి-నాగార్జునసాగర్ అనుసంధాన ప్రక్రియను మళ్లీ తెరపైకి తెచ్చింది. గోదావరి జలాలను వినియోగించదలిస్తే కేంద్రం సాయమందించే ఇచ్చంపల్లి-సాగర్ లింకు ప్రాజెక్టుపై చర్చించేందుకు తాము సిద్ధమని తెలిపింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈ మేరకు ఒక ప్రతిపాదనను తాజాగా కేంద్ర జలవనరుల శాఖ మంత్రి సీఆర్ పాటిల్ ముందుంచారు. దీంతో నాలుగేళ్ల కిందట గోదావరి%-%కావేరి అనుసంధాన ప్రక్రియలో భాగంగా జాతీయ జలవనరుల అభివృద్ధి సంస్థ (ఎన్‌డబ్ల్యూడీఏ) తయారు చేసిన ఇచ్చంపల్లి%-%సాగర్‌కు సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)పై దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఏర్పడింది. మొత్తం 247 టీఎంసీల మళ్లింపు ఎన్‌డబ్ల్యూడీఏ 2020%-%21లో రూపొందించి సంబంధిత రాష్ట్రాలకు అందజేసిన డీపీఆర్‌లో..ఇచ్చంపల్లి%-%సాగర్ అనుసంధాన ప్రాజెక్టు, జలాల లభ్యత, మళ్లించే విధానం, అవసరమయ్యే నిధులు, ఆయా రాష్ట్రాలకు దక్కే నీటి వాటాలు, వృద్ధిలోకి వచ్చే ఆయకట్టు తదితర అంశాలను స్పష్టంగా పేర్కొంది. దీని ప్రకారం.. తెలంగాణలోని ఇచ్చంపల్లి వద్ద గోదావరి నదిపై 15.8 టీఎంసీల సామర్థ్యంతో బరాజ్ నిర్మించి తమిళనాడులో కావేరి నదిపై ఉన్న గ్రాండ్ ఆనకట్ట వరకు 247 టీఎంసీల నీటిని మళ్లిస్తారు. బరాజ్ నుంచి రోజుకు 2.2 టీఎంసీల చొప్పున నీటిని సాగర్‌కు మళ్లిస్తారు. ఈ దారిలో గొట్టిముక్కల బ్రాంచి కాలువ కింద నల్లగొండ జిల్లాలోని మునుగోడు, చండూరు ప్రాంతాల్లో 80 వేల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు, ఎస్సారెస్పీ%-%2 కింద 1.78 లక్షలు, ఎస్‌ఎల్‌బీసీ కింద 1.09 లక్షల హెక్టార్లకు నీరందించాల్సి ఉంటుంది. ఇక ఏపీలో సాగర్ కుడి కాలువ కింద 1.26 లక్షల హెక్టార్లు,



నాగార్జునసాగర్%-%సోమశిల కింద 1.68 లక్షల హెక్టార్ల కొత్త ఆయకట్టుకు నీటిని ప్రతిపాదించారు. సోమశిల%-%కావేరి మధ్య 2.5 లక్షల హెక్టార్లకు నీటి సరఫరాకు సంబంధించిన ప్రతిపాదనలు కూడా ఇందులో ఉన్నాయి.

**మూడు రాష్ట్రాలకు 230 టీఎంసీలు**

గోదావరిలో వరద ఉండే జూన్%-%అక్టోబర్ నెలల్లో 143 రోజుల్లో 247 టీఎంసీలను మళ్లిస్తారు. ఇందులో ఆవిరి నష్టాలు పోనూ మిగిలే 230 టీఎంసీలలో తెలంగాణ 65, ఆంధ్రప్రదేశ్ 79.9, తమిళనాడు 84 టీఎంసీలు వినియోగించుకునేలా ఎన్‌డబ్ల్యూడీఏ ప్రతిపాదించింది. ఈ ప్రాజెక్టుకు ఆ సమయంలోనే రూ.85 వేల కోట్ల మేర వ్యయాన్ని అంచనా వేసింది. ఇచ్చంపల్లి నుంచి సాగర్‌కు నీటిని మళ్లించే క్రమంలో మూడు లిఫ్టులు నిర్మించాల్సి ఉండగా, వీటి నిర్వహణకు 3,840 మిలియన్ యూనిట్ల విద్యుత్తు అవసరమవుతుందని, ఇందుకు ఏటా రూ.770 కోట్ల ఖర్చవుతుందని లెక్కగట్టింది. ఇక ఇచ్చంపల్లి వద్ద నిర్మించే బరాజ్‌తో 9,300 హెక్టార్లు ముంపునకు గురికానుండగా, 22 వేల మంది నిరాశ్రయులవుతారని ఎన్‌డబ్ల్యూడీఏ పేర్కొంది. అయితే ఈ ప్రతిపాదనను అప్పట్లో తెలంగాణ వ్యతిరేకించింది. దీనికి దిగువన అకినేపల్లి నుంచి ఒక ప్రతిపాదన, తుపాకులగూడెం నుంచి మరో ప్రతిపాదన, దుమ్ముగూడెం నుంచి ఇంకో ప్రతిపాదన సిద్ధం చేశారు. అయితే ఇంద్రావతి మిగులు జలాలపై ఛత్తీస్‌గఢ్ అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంతో దీనిపై చర్చోపచర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ పోలవరం%-%బనకచర్ల చేపట్టడంతో, దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న తెలంగాణ తాజాగా ఇచ్చంపల్లి%-%సాగర్ అనుసంధానాన్ని తెరపైకి తెచ్చింది. దీనిపై కేంద్రం ఎలా స్పందిస్తుందన్నది ప్రస్తుతం ఆసక్తికరంగా మారింది.

# రేవంత్‌కు బేసిన్ల కంటే బ్యాగుల మీదే నాలెడ్జి ఎక్కువ

-మొదటిపేజీ తరువాయి


విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

**రాష్ట్ర ప్రయోజనాలు పక్కనపెట్టి రాజకీయాలా?**

‘తెలంగాణ నీటిపారుదల ప్రాజెక్టులపై సీఎం రేవంత్‌కు అవగాహన, చిత్తశుద్ధి లేదని బుధవారం ఆయన ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌తో తేలిపోయింది. నీటిపారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్ దాస్ కూడా బనకచర్ల ప్రకాశం జిల్లాలో ఉందని చెప్పడం విడ్డూరంగా ఉంది. బనకచర్ల విషయంలో మొద్దు నిద్రలో ఉన్న ప్రభుత్వాన్ని బీఆర్‌ఎస్ అప్రమత్తం చేస్తే, సీఎం మాత్రం రాష్ట్ర ప్రయోజనాలు పక్కనపెట్టి రాజకీయాలు మాట్లాడుతున్నాడు. ఎంపీలతో నిర్వహించిన సమావేశంలో.. ‘ఈ భేటీని రాజకీయ వేదికగా మార్చకు..బనకచర్ల ఆపాలి’ అని మా రవిచంద్ర అంటే సీఎం అబద్ధాలకు వేదికగా మార్చారు. ఏపీ జలదోపిడీ, అక్రమ ప్రాజెక్టులను అడ్డుకోవడం చేతకాని సీఎం చెప్తున్న అబద్ధాలకు అంతు ఉండటం లేదు. రేవంత్‌రెడ్డి కుసంస్కారి.. వదరుబోతు. ఆయన నల్లమల పులిబిడ్డ కాదు..వెకిలి మాటల వెర్రిబిడ్డ. మేం ఉద్యమాల నుంచి వచ్చినం. నీలాగా అడ్డమైన తొక్కులు తొక్కుతూ రాలేదు..’ అంటూ హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

**ఏపీకి రేవంత్ దాసోహం అవుతున్నారు..**

‘గోదావరిలో 1,000, కృష్ణా నదిలో 500 టీఎంసీలు తెలంగాణకు తీసుకుని, మిగిలిన జలాలను ఏపీకి తరలించుకునేందుకు ముఖ్యమంత్రి గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. తెలంగాణ ఆయన జాగీరు కాదు. చంద్రబాబు దయాదాక్షిణ్యాల మీద బతకడాన్ని రేవంత్ మానుకోలేక




పోతున్నారు. ఏపీకి దాసోహం అవుతూ బనకచర్లకు గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నారు. రేవంత్ చేసిన ద్రోహానికి ఆయనను ఉరి తీసినా తప్పులేదు.

నదీ జలాల్లో తెలంగాణ హక్కులను ఏపీకి, చంద్రబాబుకు రాసిస్తే ప్రజలు ఊరుకోరు. చంద్రబాబుకు రేవంత్‌కు మధ్య ఆదిత్యనాథ్ దాస్ అనుసంధాన కర్తగా పనిచేస్తున్నాడు. గోదావరి, కృష్ణా జలాలు ఏపీకి దోచి పెట్టేందుకు అవి రేవంత్ అయ్య సొమ్ము కాదు. ఆయన కేవలం తెలంగాణకు కాపలాదారు మాత్రమే..’ అని మాజీమంత్రి అన్నారు.

**మేం అంగీకరించామనడం శుద్ధ అబద్ధం**

‘తెలంగాణకు సాగునీటి కోసం పరితపించిన కేసీఆర్ రాష్ట్రానికి దక్కాల్సిన న్యాయమైన నీటి వాటా కోసం సుప్రీంకోర్టు దాకా వెళ్లారు. పోలవరం ద్వారా పెన్నా బేసిన్‌కు నీరు తరలిస్తే కృష్ణా బేసిన్‌లో 763 టీఎంసీలు తెలంగాణకు రావాలని గతంలో అఫిడవిట్ ఫైల్ చేశాం. గోదావరిలో సగటున ఏటా 3 వేలకు పైగా టీఎంసీలు సముద్రంలో కలుస్తాయని సీడబ్ల్యూసీ లెక్కల ఆధారంగా కేసీఆర్ అంచనా వేసి అపెక్స్ కౌన్సిల్ మీటింగ్‌లో ప్రస్తావించారు. కానీ రేవంత్‌రెడ్డి వాస్తవాలను వక్రీకరించి బనకచర్లకు గత ప్రభుత్వం అంగీకరించినట్లు అబద్ధాలు చెప్తున్నారు. తెలంగాణను సంప్రదించకుండా గోదావరి, కృష్ణా నదుల అనుసంధానం చేపడితే అంగీకరించేది లేదని గతంలోనే అపెక్స్ కౌన్సిల్ భేటీలో కేసీఆర్ కుండబద్ధలు కొట్టారు. కానీ రేవంత్ మాత్రం 1,000 టీఎంసీలు తెలంగాణకు ఇచ్చి, మీరు ఎన్ని జలాలు అయినా తరలించుకోండి అని ఏపీకి చెప్తున్నారు..’ అని హరీశ్‌రావు ఆరోపించారు.

**ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోం..**

‘కృష్ణా%-%గోదావరి నదీ జలాల అనుసంధానం గురించి కేసీఆర్ చేసిన ప్రతిపాదనకు గతంలో ఏపీ సీఎం జగన్ అంగీకరించక పోవడంతో అది ముందుకు సాగలేదు. తెలంగాణతో సంబంధం లేకుండా కృష్ణా%-%గోదావరి అనుసంధానికి అంగీకరించే ప్రసక్తే లేదు. గోదావరి జలాల్లో తెలంగాణకు హక్కుగా రావాల్సిన ఒక్క నీటి చుక్కను కూడా వదులుకోం. అవసరమైతే రైతుల పక్షాన కోర్టులను ఆశ్రయిస్తాం..’ అని హరీశ్‌రావు ప్రకటించారు.

మీడియా సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, సునీతా లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు చింత ప్రభాకర్, అనిల్ జాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టులకు సహకరించినట్లు ఆధారాలేంటి?

-మొదటిపేజీ తరువాయి

జర్నలిస్టులకు సంబంధించి వందల సంఖ్యలో ఫోన్లపై నిఘా ఉంచడానికి గల కారణాలపై మరోసారి ఆరా తీసింది. మావోయిస్టులకు సహకరిస్తున్నారనే కారణాన్ని చూపి లీగల్ ఇంటర్‌సెప్షన్(ఎల్ఐ)కి అనుమతి తీసుకోవడంపై కీలక ప్రశ్నలు వేసింది. ఈ కారణం చూపే తమ నుంచి అనుమతులు తీసుకున్నారని హోంశాఖ అప్పటి ముఖ్య కార్యదర్శి డా.జితేందర్, నాటి ఇంటెలిజెన్స్ చీఫ్ అనిల్‌కుమార్ లిఖితపూర్వక వాంగ్మూలాలు ఇవ్వడంతో సిట్ దీనిపైనే ప్రశ్నలడిగినట్లు సమాచారం. “మీ బృందం ఎవరిపైన అయితే నిఘా పెట్టిందో వారు మావోయిస్టులకు సహకరించారనేలా ఏమైనా ఆధారాలున్నాయా? రోజుల వ్యవధిలోనే వందల సంఖ్యలో నేతలు, జర్నలిస్టులు కూడబలుక్కుని మావోయిస్టులకు సహకరించారని ఎలా భావించారు? ఒకవేళ మావోయిస్టులకు సహకరించడమే నిజమైతే అందుకు సంబంధించి శాంతిభద్రతల ఠాణాల్లో కేసులెందుకు నమోదు కాలేదు” అని ప్రశ్నించినట్లు తెలిసింది. వీటికి సమాధానాలు చెప్పడంలో ప్రభాకర్‌రావు విఫలమైనట్లు సమాచారం. దర్యాప్తునకు ఆయన సరిగ్గా సహకరించడం లేదనే భావనకు సిట్ వచ్చినట్లు కనిపిస్తోంది. తప్పుడు సమాధానాలు చెబుతున్నారని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఇక ముందు కూడా ఆయన ఇదే తరహాలో సమాధానాలు దాటవేస్తే దర్యాప్తునకు సహకరించడం లేదనే విషయాన్ని సిట్.. సుప్రీంకోర్టు దృష్టికి తీసుకెళ్లే అవకాశం కనిపిస్తోంది. విచారణ క్రమంలో ‘ఎమ్మెల్యేలకు ఎర’కు సంబంధించి సైతం ఆయన్ను ప్రశ్నించినట్లు సమాచారం. విచారణ ముగిసిన అనంతరం రాత్రి సుమారు ఏడున్నర గంటల సమయంలో ప్రభాకర్‌రావు తిరిగి వెళ్లిపోయారు. శుక్రవారం ఆయన్ని సిట్ మరోసారి విచారణకు రమ్మంది.

## కొత్తగా 25 స్టార్ హోటళ్లు!

హైదరాబాద్

హైదరాబాద్ నగరంలో ఆతిథ్య రంగం ఊపందుకుంటోంది. రానున్న ఆరేడేళ్లలో 25 వరకు స్టార్ హోటళ్లు, రిసార్టులు రాబోతున్నాయి. అంతర్జాతీయంగా పేరున్న పలు హోటళ్లు, దేశీయంగా ఆతిథ్య రంగంలో ఉన్న సంస్థలు కొత్త ప్రాంతాల్లో విస్తరించేందుకు డెవలపర్లతో ఒప్పందాలు చేసుకుంటున్నాయి. వీటిలో అత్యధికం ఐటీ కారిడార్‌లో, శంషాబాద్ విమానాశ్రయ మార్గం, జీనోమ్ వ్యాలీ ఉన్న శామీర్‌పేట, ఇతర ప్రాంతాల్లో ఏర్పాటుకాబోతున్నాయి. 2032 నాటికి వీటిలో ఐదు వేలకుపైగా గదులు అందుబాటులోకి రానున్నాయి. ఐటీ, ఫార్మా రంగాలకు కేంద్రంగా ఉన్న హైదరాబాద్.. మైస్ (మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సెస్, ఎగ్జిబిషన్స్)కు రాజధానిగా ఎదుగుతోంది. ఇటీవల మిస్ వరల్డ్ పోటీలు మూడు వారాలపాటు జరిగాయి. వివిధ దేశాలకు చెందిన అందాలభామలు, స్పాన్సర్లు, ఇతర ప్రముఖులు వందల సంఖ్యలో ఇక్కడికి వచ్చారు. అంతకుముందు జీ-20 సదస్సు, రెండేళ్లకోసారి నిర్వహించే వింగ్స్ ఇండియా ఎగ్జిబిషన్, ఏటా జరిగే బయో ఏషియా సదస్సులతోపాటు మరెన్నో కీలక సమావేశాలకు భాగ్యనగరం ఆతిథ్యం ఇస్తోంది. వైద్య పర్యాటకంలో భాగంగా ఇతర దేశాల నుంచి చికిత్స కోసం రాష్ట్ర రాజధానికి వస్తున్నారు. వీటికితోడు డెస్టినేషన్ వెడ్డింగ్‌లకు నగరం కేంద్రంగా మారింది. ఇతర ప్రాంతాలకు చెందిన వారు కూడా ఇక్కడి హోటళ్లు, రిసార్టులలో వేడుకలు జరుపుకొనేందుకు ఆసక్తిచూపుతున్నారు. వీటన్నింటికి తోడు విదేశాల నుంచి ఐటీ కంపెనీల సీఈవోలు, క్లయింట్లు తరచుగా ఇక్కడి శాఖలను సందర్శించేందుకు వస్తుండటంతో కొన్నిసార్లు స్టార్ హోటళ్లలో గదులు దొరకని పరిస్థితి ఏర్పడుతోంది. ఈ నేపథ్యంలో భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని పలు హోటల్ గ్రూపులు విస్తరణకు ప్రణాళికలు సిద్ధమయ్యాయి.

**కరోనా తర్వాత పెరిగిన ఆక్యుపెన్సీ**

కొవిడ్ సమయంలో తీవ్రంగా దెబ్బతిన్న ఆతిథ్య రంగం..ఆ తర్వాత వేగంగా కోలుకుంది. ప్రస్తుతం కొవిడ్‌కు ముందున్న స్థాయికి చేరుకుందని, 2023-24లో హైదరాబాద్‌లో హోటళ్ల ఆక్యుపెన్సీ 75.1 శాతం నమోదైందని పరిశ్రమ వర్గాలు చెబుతున్నాయి. భవిష్యత్తులో మరింత పుంజుకునే అవకాశాలున్నాయని అంచనా వేస్తున్నట్టు చెబుతున్నాయి.

**ఎక్కడెక్కడంటే..**

ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 330 గదులతో హిల్టన్ హోటల్ అండ్ కన్వెన్షన్ సెంటర్‌ను 2030కి సిద్ధం చేయాలని ఆ సంస్థ కార్యాచరణ సిద్ధంచేసింది. 2029 నాటికి రాడిసన్ కలెక్షన్ పేరుతో 300 గదులు, కోకాపేట నియోపొలిస్‌లో ఇంటర్ కాంటినెంటల్ 250 గదులను, శంకర్‌పల్లిలో వెల్‌కం హోటల్-ఐటీసీ నుంచి 150 గదులు, 2040 నాటికి విమానాశ్రయంలో తాజ్ వివాంటా 225 గదులు, బుద్వేల్‌లో జేడబ్ల్యూ మారియట్ 330 గదులు, శంషాబాద్‌లో 220 గదులు నిర్మించేందుకు ఒప్పందాలు కుదుర్చుకున్నాయి. అలాగే తుక్కుగూడ, మొయినాబాద్, శామీర్‌పేట, మోమిన్‌పేట, తుర్కపల్లి, తూప్రాన్ ప్రాంతాల్లో వివిధ సంస్థలు స్టార్ హోటళ్ల నిర్మాణానికి డెవలపర్లతో ఒప్పందాలు చేసుకుంటున్నాయని క్రెడాయ్ వర్గాలు ‘ఈనాడు’కు తెలిపాయి. మరికొన్ని ఒప్పందాల దశలో ఉన్నాయని పేర్కొన్నాయి. హైదరాబాద్ నగరంలోని స్టార్ హోటళ్లలో ప్రస్తుతం నాలుగు వేల వరకు గదులు అందుబాటులో ఉన్నాయి. ముంబయి, దిల్లీ, బెంగళూరు నగరాలతో పోలిస్తే ఈ సంఖ్య చాలా తక్కువ. అందుకే ముఖ్యమైన సదస్సులు జరిగే రోజుల్లో గదులు దొరకని పరిస్థితి ఉంది. కొత్తగా విలాసవంతమైన (బిజినెస్ క్లాస్, మిడ్, లగ్జరీ) వసతులతో మరో ఐదు వేల గదులతో హోటళ్లు నిర్మించేందుకు 25 సంస్థలు డెవలపర్లతో ఎంవోయూలు కుదుర్చుకున్నాయి. మూడు, నాలుగేళ్లలో వీటి నిర్మాణం పూర్తవుతుందని అంచనా వేస్తున్నాం.

## తక్కువ పంట కాలం.. అధిక దిగుబడి

హైదరాబాద్: తక్కువ పంట కాలంలో అధిక దిగుబడి ఇచ్చే వరి సాగు వైపు తెలంగాణ రైతులు మొగ్గుచూపుతున్నారు. క్రమక్రమంగా దొడ్డు ధాన్యం పండించే రైతుల సంఖ్య తగ్గుతుండగా, సన్నాలే ఎక్కువగా సాగుచేస్తున్నారు. యాసంగి సీజన్‌లో కూడా భారీ ఎత్తున సన్నాల సాగు చేయడం, పౌరసరఫరాల సంస్థకు ఏకంగా 23 లక్షల మెట్రిక్ టన్నుల సన్న ధాన్యం విక్రయించడమే అందుకు తార్కాణం. ఈ పరిస్థితుల్లో రైతులకు ఉపయోగకరంగా ఉండేలా, తక్కువ పంట కాలంలో ఎక్కువ దిగుబడిని ఇచ్చే సన్న రకం వరి వంగడాలను అభివృద్ధి చేస్తోంది ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం. రాష్ట్రంలోని ఆరు వరి పరిశోధన కేంద్రాల ద్వారా నిరంతరం వరి విత్తనాలపై పరిశోధనలు సాగిస్తూ... తెలంగాణ వాతావరణానికి అనువుగా ఉండే కొత్త వంగడాలను శాస్త్రవేత్తలు అభివృద్ధి చేస్తున్నారు. సాధారణంగా వరి పంట కాలం 130 నుంచి 140 రోజుల వరకు ఉంటుంది. 115 రోజుల నుంచి 125 రోజుల్లో పంట దిగుబడి వచ్చేలా కొత్త వంగడాలను అభివృద్ధి చేశారు.

**సాంబ మసూరికి ప్రత్యామ్నాయంగా...**

అత్యధికంగా సాగయ్యే సన్న రకాల్లో సాంబమసూరి (బీపీటీ%-%5204) ముందు వరుసలో ఉంటుంది. అయితే శాస్త్రవేత్తలు పలు ప్రత్యామ్నాయ రకాలను అభివృద్ధి చేశారు. బీపీటీ 5204 గింజ నాణ్యతతో 120%-%125 రోజుల పంట కాలంలో అధిక దిగుబడిని ఇచ్చేలా అభివృద్ధి చేసిన వంగడాలను రైతులకు అందుబాటులోకి తెచ్చినట్టు వర్సిటీ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ చంద్రమోహన్ ‘సాక్షి’కి తెలిపారు. సిద్ధి (డబ్ల్యూజీఎల్%-%44) 2012 నుంచే అభివృద్ధి చేయగా, కొత్తగా కేఎన్ఎం %-%7715, కేఎన్ఎం 12472లను అభివృద్ధి చేశారు. ఇదే క్వాలిటీతో జేజీఎల్%-%28545, జేజీఎల్%-%33124, ఆర్‌డీఆర్%-%1200 రైతులకు ఆయా రైతు పరిశోధన కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయి.

**జై శ్రీరాం వంటి ప్రైవేటు రకాలకు దీటుగా ..**

అతి సన్నరకం బియ్యం వచ్చే జైశ్రీరాం, చింటూ జైశ్రీరాం ప్రైవేట్ వెరైటీలకు బహిరంగ మార్కెట్‌లో చాలా డిమాండ్ ఉంది. ఈ రకం బియ్యం కిలో రూ.70 నుంచి రూ. 80 వరకు పలుకుతోంది. కాగా ఇదే నాణ్యతతో వర్సిటీ శాస్త్రవేత్తలు జగిత్యాల వరి పరిశోధన కేంద్రంలో జేజీఎల్ %-%27356 రకాన్ని ఇప్పటికే అభివృద్ధి చేశారు.

# 54 ఉన్నత విద్యాసంస్థలకు గ్లోబల్ గుర్తింపు

న్యూఢిల్లీ

విద్యారంగంలో భారత్ మరో మైలురాయిని అందుకుంది. క్యూఎస్ వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్%–%2026లో మన దేశానికి చెందిన 54 ఉన్నత విద్యాసంస్థలు చోటు దక్కించుకున్నాయి. ఈ రంగంలో ఇప్పటివరకు భారత్ అందుకున్న అతిపెద్ద గ్లోబల్ రికార్డు ఇది. లండన్‌కు చెందిన గ్లోబల్ హయ్యర్ ఎడ్యుకేషన్ అనలిటిక్స్ సంస్థ క్వాక్‌క్వరెల్లీ సిమండ్స్ (క్యూఎస్) గురువారం విడుదల చేసిన వరల్డ్ యూనివర్శిటీ ర్యాంకింగ్స్%–%2026 జాబితాలో ప్రపంచంలోని 1,500కి పైగా అగ్రశ్రేణి విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. ఈ ర్యాంకింగ్ కోసం అకడెమిక్ ప్రతిష్ట, ఫ్యాకల్టీ%–%స్టూడెంట్ నిష్పత్తి, రీసెర్చ్ ప్రభావం, అంతర్జాతీయ విద్యార్థుల భాగస్వామ్యం, గ్రాడ్యుయేట్ల ఉద్యోగావకాశాలు వంటి తదితర అంశాలను పరిగణలోకి తీసుకుంటారు.

**వరుసగా 14వ సంవత్సరం 'ఎంఐటీ'టాప్..**

అమెరికా కేంబ్రిడ్జిలోని మసాచుసెట్స్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఎంఐటీ) ప్రపంచంలోని ఉత్తమ విశ్వవిద్యాలయంగా వరుసగా 14వ సంవత్సరం కూడా తొలి ర్యాంకు పొందింది. తరువాత.. ఇంపీరియల్ కాలేజ్ లండన్ రెండో స్థానంలో, అమెరికాలోని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయం మూడవ స్థానంలో ఉన్నాయి. జాబితాలో 192 విద్యాసంస్థలతో అత్యధిక ప్రాతినిధ్యం వహించే దేశంగా అమెరికా ఉంది. గత సంవత్సరం నుండి దాదాపు 500 విశ్వవిద్యాలయాలు తమ పనితీరును మెరుగుపరుచుకున్నాయి. వీటిలో మలేసియాలోని సన్‌వే యూనివర్సిటీ 120 స్థానాలకు పైగా తన ర్యాంకును మెరుగుపరుచుకుంది.

**భారత్‌లో ఐఐటీ-ఢిల్లీ టాప్..**

ఇక ఈ క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకున్న భారత్‌లోని 54 ఉన్నత విద్యాసంస్థల్లో 65.5 స్కోర్‌తో ఐఐటీ%–%ఢిల్లీ అగ్రస్థానంలో నిలిచింది. ఇది ప్రపంచవ్యాప్తంగా 2025లో 150, 2024లో 197 ర్యాంకు నుంచి ఈ ఏడాది ప్రపంచంలో 123వ స్థానానికి చేరుకుంది.




అకడమిక్ రెప్యుటేషన్‌లో 142వ స్థానంలో, ఫ్యాకల్టీకి సైటేషన్స్‌లో 86వ స్థానంలో నిలిచింది. దేశంలోని ఇతర ఐఐటీలు, ప్రధాన వ ర్సిటీలూ ప్రభావవంతమైన ప్రదర్శన చేశాయి. ఐఐటీ హైదరాబాద్‌కు 664వ ర్యాంకు, వెల్లూరు ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ (విట్)కు 691వ ర్యాంకు, యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌కు 801%–%850 మధ్య ర్యాంకు, ఉస్మానియా యూనివర్సిటీ 1,201%–%1,400 మధ్య ర్యాంకులో నిలిచింది. అలాగే, ఐదు భారతీయ విశ్వవిద్యాలయాలు ఎంప్లాయర్ రెప్యుటేషన్ కోసం పోటీపడి ప్రపంచవ్యాప్తంగా టాప్%–%100లో స్థా నం సంపాదించాయి. అంతేకాక.. సగటున 43.7 స్కోరుతో 8 భారతీయ విద్యాసంస్థలు పరిశోధన ప్రభావం పరంగా సైటేషన్స్ ఫర్ ఫ్యాకల్టీలో టాప్%–%100లో స్థానం సంపాదించాయి. ఇక 2025లో ఉత్తమ భారతీయ విశ్వవిద్యాలయంగా ర్యాంకు పొంది గతేడాది 118వ స్థానంలో ఉన్న ఐఐటీ బాంబే, ఈ సంవత్సరం 129వ స్థానానికి పడిపోయింది. ఐఐటీ మద్రాస్ గతేడాదితో పోలిస్తే 47 స్థానాలు ఎగబాకి 180వ స్థానానికి చేరుకుంది. ఐఐటీ ఖరగ్‌పూర్ (215), ఐఐఎస్‌సీ బెంగళూరు (219), ఢిల్లీ వర్సిటీ (328).. ఓపీ జిందాల్ గ్లోబల్ యూనివర్సిటీ (851%–%900), బిట్స్ పిలాని (668) వంటివి కూడా తమ ర్యాంకులను మెరుగుపరుచుకున్నాయి.

**ప్రపంచంలో భారత్‌కు 4వ స్థానం..**

ఇదిలా ఉంటే.. ఈ సంవత్సరం భారత్ నుంచి ఎనిమిది కొత్త విద్యాసంస్థలు మొదటిసారిగా ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకున్నాయి. దీంతో జాబితాలో చోటు దక్కించుకున్న మొత్తం భారతీయ విద్యా సంస్థల సంఖ్య 54కి చేరుకుంది. అమెరికా (192), యూకే (90), చైనా (72) తర్వాత నాలుగో స్థానంలో భారత్ నిలిచింది. ఈ సంవత్సరం మరే దేశ విద్యా సంస్థలు కూడా ఇంత ఎక్కువ సంఖ్యలో క్యూఎస్ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకోలేదు. ఇక ఈ ఏడాది ఎనిమిది కొత్త విద్యా సంస్థలకు ర్యాంకులతో భారత్ తొలిస్థానంలో ఉండగా.. జోర్డాన్, అజర్‌బైజాన్ దేశాలు ఆరు కొత్త సంస్థలతో రెండో స్థానంలో ఉన్నాయి.

**ప్రధాని, కేంద్రమంత్రి హర్షం..**

క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ%–%2026 ర్యాంకింగ్స్‌లో భారత్ సాధించిన మైలురాయిపట్ల ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌లు హర్షం వ్యక్తంచేశారు. ఈ ర్యాంకింగ్స్ మన విద్యా రంగానికి గొప్ప కీర్తిని తెస్తున్నాయని.. దేశ యువత ప్రయోజనం కోసం పరిశోధన, ఆవిష్కరణ, పర్యావరణ వ్యవస్థలను మరింతగా పెంచడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ గురువారం 'ఎక్స్'లో పేర్కొన్నారు. అలాగే, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కూడా 'ఎక్స్'వేదికగా స్పందిస్తూ.. '2014లో కేవలం 11 భారత విద్యాసంస్థలు మాత్రమే ఈ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకోగా, ఇప్పుడా సంఖ్య అయిదింతలు పెరిగి 54కి చేరింది. ఇది ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత దశాబ్దంలో అమలుచేసిన విద్యా సంస్కరణల ఫలితం. అలాగే, నూతన విద్యా విధానం (ఎన్‌పీఈ)%–%2020 వల్ల ఇది సాధ్యమైంది. రికార్డు స్థాయిలో 54 సంస్థలు ఆ ర్యాంకింగ్స్‌లో చోటు దక్కించుకోవడం భారత విద్యావ్యవస్థలో సంభవించిన మార్పు, పురోగతికి నిదర్శనం. ఇది ఒక మార్పు మాత్రమే కాదు%–%ఒక విద్యా విప్లవం'అని తెలిపారు.

# టీవీలకు కనెక్ట్ అవుతున్నారు!

'ఓటీటీలో కొత్తగా ఏ సినిమాలు, వెబ్ సిరీస్ వచ్చాయో?'.. 'ఆ హీరో, హీరోయిన్ సినిమా ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తున్నా'.. ఎవరి నోట విన్నా ఇప్పుడు ఇవే మాటలు. ఇంటర్నెట్‌తో పనిచేసే కనెక్టెడ్ టీవీ ఉంటే చాలు.. ఎంచక్కా ఇంట్లో కూర్చుని నచ్చిన సినిమాను, సిరీస్‌ను తమకు అనుకూలమైన సమయంలో ఆస్వాదిస్తున్నారు. ఈ కనెక్టెడ్ టీవీలు ఇప్పుడు పల్లెలకూ విస్తరిస్తున్నాయి. 2025 జనవరి%–%మార్చిలో కొత్తగా 3.5 కోట్ల కనెక్టెడ్ టీవీ వ్యూయర్లు పెరిగారని కాంటార్ మీడియా కంపాస్ నివేదిక వెల్లడించింది. ప్రతి నలుగురు భారతీయుల్లో ఒకరు ఇప్పుడు కంటెంట్ కోసం డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లపై ఆధారపడుతున్నారట.

ఇంటర్నెట్ విస్తృతి మనదేశంలో కేవలం స్మార్ట్‌ఫోన్ల వినియోగం పెరిగేందుకే పరిమితం కాలేదు. కనెక్టెడ్ టీవీల జోరుకూ దోహద పడుతోంది. దాంతో సంప్రదాయ టీవీ వీక్షణ నుంచి డిజిటల్ వైపు జనం మళ్లుతున్నారు. దేశవ్యాప్తంగా మూడు నెలల్లోనే కనెక్టెడ్ టీవీ వీక్షకులు కొత్తగా 3.5 కోట్ల మంది తోడవడమే దీనికున్న క్రేజుకు నిదర్శనం. యువ వీక్షకులు సంఖ్య అంతకంతకూ పెరుగుతుండడం, ఓవర్ ద టాప్ (ఓటీటీ) జోరు, టెలికం కంపెనీల చవక బ్రాడ్‌బ్యాండ్ ప్యాక్స్, స్మార్ట్ టీవీలు అందుబాటు ధరలో లభించడం.. వెరసి కనెక్టెడ్ టీవీల సంఖ్య దేశంలో దూసుకుపోతోంది.

తీరిక సమయంలో చూసేస్తున్నారు

అమెజాన్ ప్రైమ్, నెట్‌ఫ్లిక్స్, ఆహా, జియో హాట్‌స్టార్ వంటి ఓటీటీ యాప్స్ ద్వారా ఆన్%–%డిమాండ్ కంటెంట్‌ను ఆస్వాదించేందుకు కనెక్టెడ్ టీవీ వీలు కల్పిస్తుంది. ఇంటర్నెట్ ఆధారిత కనెక్టెడ్ టీవీల్లో వీక్షకులు తమకు వీలున్న సమయంలో నచ్చిన కంటెంట్‌ను వీక్షించే సౌలభ్యం ఉంటుంది. భారత్‌లో పూర్తి డిజిటల్ టీవీ వీక్షకులు 23 శాతం ఉన్నారు. సంప్రదాయ టీవీకి వీరు దూరం.

కేబుల్, ఉపగ్రహం, ఓవర్ ద ఎయిర్ సిగ్నల్స్ ద్వారా నిర్దిష్ట సమయం ప్రకారం ప్రసారమయ్యే కార్యక్రమాల వీక్షణకే సంప్రదాయ టీవీ పరిమితం అవుతుంది. 58% మంది భారతీయులు ఇప్పటికీ ప్రతి నెలా సంప్రదాయ టీవీ వీక్షణపై ఆధారపడుతున్నారు. పాత తరం జనాభాలో సంప్రదాయ టీవీకి ఇప్పటికీ ప్రజాదరణ కొనసాగుతోంది.

**యువతరం డిజిటల్‌కు..**

మీడియా ప్రాధాన్యతలలో తరాలనుబట్టి అంతరం స్పష్టంగా కనిపిస్తోంది. 15%–%34 సంవత్సరాల వయస్సు గలవారిలో.. అంటే జనరేషన్ జెడ్ (13%–%28 ఏళ్ల మధ్య ఉన్నవారు), యంగ్ మిలీనియల్స్ (29%–%34 ఏళ్ల మధ్య ఉన్నవారు) డిజిటల్, ఓటీటీని 55%, సోషల్ మీడియాను 57% మంది ఇష్టపడుతున్నారు. 45 ఏళ్లకుపైగా వయసున్న వారిలో 44% మంది ఇంటర్నెట్ ఆధారిత ఇతర కార్యక్రమాల కంటే సంప్రదాయ టీవీ వీక్షణకే మొగ్గు చూపుతున్నారు. కుటుంబంతో కలిసి చూడగలిగే ఆరోగ్యకర షోలను లక్ష్యంగా చేసుకునే వీడియో స్ట్రీమింగ్ కంపెనీల కంటెంట్, మార్కెటింగ్ వ్యూహాలను పట్టణ ప్రాంతాల్లో కనెక్టెడ్ టీవీ సెట్ల పెరుగుదల ప్రభావితం చేస్తోంది.

**గ్రామీణ భారతం హవా**

గ్రామీణ వాసులు సంప్రదాయ టీవీనే చూస్తున్నారనుకుంటే పొరపాటే. గ్రామీణ భారతం ఒక మీడియా పవర్‌హౌస్‌గా అవతరించింది. పాత అంచనాలను బద్దలు కొడుతూ గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ వీక్షకులు 74%, సంప్రదాయ వీక్షకులు 75% ఉన్నారు. కనెక్టెడ్ టీవీ మెట్రోలకే పరిమితం కాలేదని.. పట్టణ, గ్రామీణ ప్రేక్షకులను సమానంగా చేరుకుంటోందని కాంటార్ నివేదిక స్పష్టం చేసింది. ఇక ప్రకటనల విషయానికొస్తే విభిన్న ప్రేక్షకులను వేర్వేరు సందేశాలతో చేరుకోవడానికి కనెక్టెడ్ టీవీ ప్రత్యేక అవకాశాన్ని అందిస్తుందని వినోద పరిశ్రమ నిపుణులు చెబుతున్నారు. కుటుంబ సమేతంగా ఈ కనెక్టెడ్ టీవీలో సినిమాలూ, వెబ్ సిరీస్‌లూ చూడటం కూడా పెరిగింది. ముఖ్యంగా పండుగలు, సెలవు రోజుల్లో కనెక్టెడ్ టీవీ గ్రామీణ ప్రాంతాల్లోనూ వినోద కేంద్రంగా మారిందని వారు అంటున్నారు.

# సైనిక చర్యపై రెండు వారాల్లో ట్రంప్ నిర్ణయం

వాషింగ్టన్

ఇజ్రాయెల్, ఇరాన్ పరస్పర దాడులతో పశ్చిమాసియా భగ్గుమంటోంది. ఈ యుద్ధంలోకి అగ్రరాజ్యం అమెరికా ఎంట్రీ ఇచ్చేందుకు రంగం సిద్ధం చేసుకుంటోంది. అణు కార్యక్రమాన్ని బూచిగా చూపి ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్ష కార్యాలయం వైట్‌హౌస్ నుంచి కీలక ప్రకటన వెలువడింది. ఇరాన్‌పై సైనిక చర్య చేపట్టే విషయంలో రెండు వారాల్లోపు అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయం తీసుకుంటారని వైట్‌హౌస్ స్పష్టం చేసింది. ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య యుద్ధం నేపథ్యంలో వాషింగ్టన్, టెహ్రాన్ (%వష్ట్రతీఖఅ%)ల మధ్య మాటల దాడి పెరిగిన క్రమంలో ఈ ప్రకటన వెలువడింది. ఇరాన్‌తో త్వరలో చర్చలు జరిగే అవకాశాలు ఉన్నాయా, లేవా అనే అంశాన్ని బట్టి అధ్యక్షుడు ట్రంప్ రెండు వారాల్లో నిర్ణయం తీసుకోనున్నట్లు వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ మీడియాకు వెల్లడించారు.

**ఆర్థిక మాంద్యం అంచున రష్యా..!**

ఇరాన్‌తో దౌత్యపరమైన పరిష్కారానికే ట్రంప్ సిద్ధంగా ఉన్నప్పటికీ, ఆ దేశం అణ్వాయుధం సంపాదించకుండా నిరోధించడమే అధ్యక్షుడి తొలి ప్రాధాన్యమని ఆమె అన్నారు. ఇరుదేశాల మధ్య ఒప్పందం అనేది టెహ్రాన్ యురేనియం సుసంపన్నతను నిషేధించడం, అణ్వాయుధాలను అభివృద్ధి చేసే సామర్థ్యాన్ని తగ్గించడంపైనే ఉంటుందన్నారు. అధ్యక్షుడు ట్రంప్ ఎల్లప్పుడూ దౌత్యపరమైన పరిష్కారం కోసమే ఆలోచిస్తారని, ఆయన ప్రధాన శాంతికర్త అని ఆమె పేర్కొన్నారు. ఆయన బలం ద్వారా శాంతిని నెలకొల్పే అధ్యక్షుడని, ఏ సమస్యకైనా దౌత్య పరిష్కారం ఉంటే దాన్నే ఆయన ఎంచుకుంటారని కరోలిన్ లీవిట్ అన్నారు. అయితే అవసరమైన సమయంలో ఆయన తన బలాన్ని ఉపయోగించేందుకు భయపడరని తెలిపారు. ఇరాన్‌పై ప్రత్యక్ష దాడి ప్రణాళికలకు ట్రంప్ మద్దతు తెలిపినప్పటికీ ఇంకా తుది ఉత్తర్వులు ఇవ్వలేదని మీడియాలో కథనాలు వచ్చాయి. వాల్‌స్ట్రీట్ జర్నల్ ప్రకారం.. తదుపరి దశలను నిర్ణయించే ముందు టెహ్రాన్ అణు కార్యక్రమం ఆపుతుందో లేదోనని ట్రంప్ వేచిచూస్తున్నట్లు నివేదికలు వెలువడ్డాయి. ఇరాన్‌పై



ప్రత్యక్ష దాడికి సంబంధించి ఇంతకుముందు ఎదురైన ప్రశ్నకు ట్రంప్ బదులిస్తూ.. తాను దాడి చేయమని నిర్ణయం తీసుకోవచ్చు.. తీసుకోకపోవచ్చు అని సమాధానమిచ్చారు. వచ్చే వారం చాలా కీలకమైనదని పేర్కొన్నారు. పెద్ద నిర్ణయాలు ఉండొచ్చన్నారు. మరోవైపు అమెరికా సైనిక చర్య వార్తలు వచ్చిన వెంటనే రష్యా స్పందించింది. ఇరాన్– ఇజ్రాయెల్ యుద్ధంలో అమెరికా సైనిక జోక్యానికి దిగడం సరికాదని, ఇది అత్యంత ప్రమాదకరమని హెచ్చరించింది. ఇదిలా ఉంటే ఇజ్రాయెల్‌లోని ఆసుపత్రిపై ఇరాన్ క్షిపణి దాడులు చేసింది. దీనిపై ఆ దేశ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. టెహ్రాన్ భారీ మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. తాము అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకొని దాడులు చేస్తుంటే.. వాళ్లు మాత్రం అమాయకులే లక్ష్యంగా ఆసుపత్రులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.

## ఎయిరిండియా బ్లాక్‌బాక్స్ విదేశాలకు..

అహ్మదాబాద్:

ఎయిరిండియా విమానానికి గుజరాత్‌లో వారం క్రితం జరిగిన ఘోర ప్రమాదానికి కారణాలు తెలుసుకునేందుకు కీలకమైన బ్లాక్‌బాక్సును విదేశాలకు పంపించనున్నారు. అహ్మదాబాద్–లండన్ (ఏఐ–171) లోహవిహంగం విమానాశ్రయం చెంతనే కుప్పకూలిన సంగతి తెలిసిందే. చివరి క్షణాల్లో ఏం జరిగిందో తెలియడానికి బ్లాక్‌బాక్సులోని వివరాలే ప్రధాన ఆధారం. ప్రమాదం అనంతరం అది లభ్యమైనా కొంత దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. దీనిలో ఉన్న సమాచారం రాబట్టేందుకు వాషింగ్టన్ డీసీలో ఉన్న అమెరికా 'జాతీయ రవాణా భద్రతా బోర్డు'కు పంపే అవకాశాలు ఉన్నాయి. ఎక్కడకు పంపాలనేది 'విమాన ప్రమాదాల దర్యాప్తు మండలి' (ఏఏఐబీ) నిర్ణయిస్తుంది. ప్రమాదానికి గురైన ఈ తరహా విమానాల్లో రెండేసి బ్లాక్‌బాక్సులు ఉంటాయని, ఏఐ–171లో రెండింటినీ స్వాధీనం చేసుకున్నామని పౌర విమానయాన మంత్రిత్వశాఖ వెల్లడించింది. విమాన శకలాలు, తోకభాగం ఇంకా అక్కడే ఉన్నాయి. సహ పైలట్ క్లైవ్ కుందర్ అంత్యక్రియలు అహ్మదాబాద్‌లో పూర్తయ్యాయి.

**215 మృతదేహాల గుర్తింపు**

విమాన ప్రమాదంలో చనిపోయిన 270 మందిలో ఇంతవరకు 215 మృతదేహాలను గుర్తించారు. 198 మృతదేహాలను బాధిత కుటుంబాలకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. గురువారం ఉదయం నాటికి 215 మంది మృతుల వివరాలను డీఎన్‌యే పరీక్షల ద్వారా గుర్తుపట్టగలిగారు. 149 మంది భారతీయులు, 32 మంది బ్రిటన్ పౌరులు, ఏడుగురు పోర్చుగీస్ వాసులు, ఒక కెనడా పౌరుడి వివరాలు వారి రక్తసంబంధీకుల డీఎన్‌యే నమూనాలతో సరిపోలాయి. మిగిలిన 9 మంది.. ఈ విమానం ఓ హాస్టల్ భవంతిని ఢీకొట్టినప్పుడు ప్రాణాలు కోల్పోయినవారు. అహ్మదాబాద్ విమానాశ్రయం చుట్టుపక్కల.. భవనాల ఎత్తుపరమైన నిబంధనల ఉల్లంఘన ఏదైనా జరిగిందా అని తెలుసుకునేందుకు సర్వే నిర్వహించనున్నట్లు సంబంధిత అధికారులు తెలిపారు. ఈ విమానాశ్రయం సమీపంలో లోహ విహంగాలను పక్షులు ఢీకొన్న ఘటనలు 2018 జనవరి– 2023 అక్టోబరు మధ్య 319 ఉన్నాయని ఓ నివేదిక తేల్చింది. దిల్లీ (710), ముంబయి (352) తర్వాత ఇదే అధికం.

**వెనక్కు మళ్లిన విమానాలు**

దిల్లీ నుంచి వియత్నాంలోని హో చి మిన్ సిటీకి వెళ్లాల్సిన ఎయిరిండియా (ఏఐ388) విమానం టేకాఫ్ అయిన కాసేపటికే ముందుజాగ్రత్త చర్యల్లో భాగంగా వెనక్కి వచ్చేసింది. దీనిలో 130 మంది ప్రయాణికులను వేరే విమానంలో, వేరే సిబ్బందితో వీరిని పంపిస్తామని ఎయిరిండియా తెలిపింది. దిల్లీ నుంచి లేహ్‌కు బయల్దేరిన ఏ 320 ఇండిగో విమానంలో సాంకేతిక సమస్య తలెత్తింది. రెండు గంటల ప్రయాణం తర్వాత ఇది వెనక్కి వచ్చేసింది. ప్రయాణికుల్ని వేరే విమానంలో పంపించి, ఘటనపై విచారణ చేపట్టారు. విమానాల్లో భద్రత చర్యలు, ప్రయాణికుల సదుపాయాలు, విమానయాన సంస్థల పనితీరుపై పౌర విమానయాన శాఖ మంత్రి కె.రామ్మోహన్‌నాయుడు దిల్లీలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

## అమెరికా విద్యార్థి వీసాల జారీ మళ్లీ షురూ




వాషింగ్టన్, దిల్లీ

అమెరికా చదువుల కోసం ఎదురుచూస్తున్న విదేశీ విద్యార్థులకు అగ్రరాజ్యం శుభవార్త చెప్పింది. ట్రంప్ సర్కారు మే నెలాఖరులో తాత్కాలికంగా నిలిపివేసిన విద్యార్థి వీసా ఇంటర్వ్యూల షెడ్యూలింగ్‌ను మళ్లీ ప్రారంభిస్తున్నట్లు ప్రకటించింది. అయితే, వీసాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాల తనిఖీ (సోషల్ వెట్టింగ్) తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ మేరకు ప్రభుత్వ సమీక్షకు దరఖాస్తుదారులు తమ ఖాతాలను అన్‌లాక్ చేయాల్సి ఉంటుందంటూ అమెరికా విదేశాంగ శాఖ తాజా మార్గదర్శకాలు విడుదల చేసింది. "విద్యార్థుల సామాజిక మాధ్యమ ఖాతాలను మా అధికారులు క్షుణ్నంగా తనిఖీ చేస్తారు. ఇందుకోసం దరఖాస్తుదారులు తమ ఖాతాలకు 'పబ్లిక్' ఆప్షన్ పెట్టుకోవాలి. దీనికి వారు నిరాకరిస్తే దరఖాస్తులను తిరస్కరిస్తాం. అధికారుల పరిశీలనకు అంగీకరించడం లేదంటే వారి ఆన్‌లైన్ కార్యాకలాపాలను దాచేందుకు ప్రయత్నిస్తున్నారని అనేందుకు అది సంకేతం కావచ్చు" అని విదేశాంగ శాఖ సీనియర్ అధికారి ఒకరు వెల్లడించారు. ఈ లెక్కన అమెరికాకు ప్రతికూలంగా భావించే పోస్టులు లేవని నిర్ధారించుకున్న తర్వాతే దరఖాస్తుదారులకు విద్యార్థి వీసాలు మంజూరుచేసి, అమెరికా విద్యాసంస్థల్లో చదువుకునేందుకు అనుమతిస్తారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే తగిన ఏర్పాట్లు చేసుకునేలా అమెరికన్ కాన్సులేట్లలో వీసా ఇంటర్వ్యూలకు అపాయింట్‌మెంట్ల పునఃప్రారంభానికి ప్రపంచవ్యాప్తంగా పలువురు విద్యార్థులు ఆత్రుతతో ఎదురుచూస్తున్నారు. విదేశీయులు 15 శాతం కంటే తక్కువ ఉన్న విద్యాసంస్థల్లో చేరాలనుకునే విద్యార్థులకు వీసాల జారీలో ప్రాధాన్యం ఇవ్వాలని అమెరికా విదేశాంగ శాఖ కాన్సులేట్లకు సూచించినట్లు సంబంధిత అధికారి ఒకరు తెలిపారు.

**వీసా జారీ తర్వాత కూడా పర్యవేక్షణ కొనసాగింపు: ఎంబసీ**

విద్యార్థులు అమెరికన్ వీసాను ఓ ప్రత్యేక సదుపాయంగా మాత్రమే భావించాలని, హక్కుగా అనుకోవద్దని దిల్లీలోని యూఎస్ ఎంబసీ గురువారం పేర్కొంది. విద్యార్థి వీసా జారీ తర్వాత కూడా ప్రభుత్వ పర్యవేక్షణ ఆగదని.. నిబంధనలు ఉల్లంఘిస్తే అధికారులు వీసాను రద్దు చేయవచ్చని స్పష్టం చేసింది. విద్యార్థి వీసా లేదా పర్యాటక వీసాపై అమెరికాలో ఉన్నపుడు అక్రమ మాదకద్రవ్యాలు వినియోగించడం, స్థానిక చట్టాలను ఉల్లంఘించడం చేస్తే భవిష్యత్తులో వీసా అర్హత కోల్పోతారని హెచ్చరించింది. ఈ మేరకు ఓ ప్రకటనను రాయబార కార్యాలయ 'ఎక్స్' హ్యాండిల్‌లో షేర్ చేశారు. చట్టబద్ధంగా అమెరికాలో పర్యటించేవారిని స్వాగతిస్తామని.. అక్రమ ప్రవేశాలు, వీసాల దుర్వినియోగాన్ని సహించబోమని అమెరికన్ ఎంబసీ ఇదివరకే ఓ ప్రకటన జారీ చేసింది.

## ఇజ్రాయెల్ నుంచి భారత పౌరుల తరలింపు కోసం.. ఆపరేషన్ సింధు

**న్యూఢిల్లీ:** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల ఇరాన్ నుంచి విద్యార్థులు, పౌరులను సురక్షితంగా భారత్ తరలించింది. అలాగే 'ఆపరేషన్ సింధు' కింద ఇజ్రాయెల్ నుంచి భారత పౌరులను తరలించేందుకు భారత్ సిద్ధమైంది. విదేశాంగ మంత్రిత్వ శాఖ (ఎంఈఏ) ఈ విషయాన్ని గురువారం ప్రకటించింది. ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరులు స్వదేశానికి తిరిగి రావాలనుకుంటే టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం సహాయం అందిస్తుందని తెలిపింది. కాగా, ఇజ్రాయెల్‌లో ఉన్న భారతీయ పౌరుల భద్రత కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు విదేశాంగ మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది.

# మొబైల్ యాప్‌లతో జ్ఞానార్జన




స్మార్ట్‌ఫోన్లు ఒకప్పుడు పుస్తకాలంత సర్వసాధారణంగా మారిన ఈ యుగంలో, మొబైల్ లైబ్రరీ యాప్‌లు ఒక శక్తివంతమైన మార్పుగా ఆవిర్భవించాయి. జ్ఞానసంపదను నేరుగా మన జేబుల్లోకి తీసుకొస్తున్నాయి. ఈ డిజిటల్ వేదికలు ఎప్పుడైనా, ఎక్కడైనా యాక్సెస్ చేయగలిగే సామర్థ్యంతో ఉన్నాయి. మనం సాహిత్యం, పరిశోధన లేదా ఏ ఇతర అభ్యాసంతో ఎలా సంబంధం కలిగి ఉంటామో అలాగే మార్చివేస్తున్నాయి. ఇకపై లైబ్రరీ అనే స్వరూపం, ఉనికి భౌతిక గోడలకు మాత్రమే పరిమితం కాకుండా, ఒక్క ట్యాప్‌తో ఎనలేని పుస్తకాలు, ఆడియో బుక్‌లు, అనేక విద్యా సంబంధిత వనరులను పాఠకులు అన్వేషించవచ్చు. ఈ సాంకేతికత, సాహిత్య సమ్మేళనం కేవలం సౌలభ్యం మాత్రమే కాదు. ఇది జ్ఞానానికి ప్రజాస్వామ్య యాక్సెస్‌ను ప్రోత్సహించే లక్షణం. జీవితకాల అభ్యాస సంస్కృతిని పెంపొందించే విప్లవం. మొబైల్ లైబ్రరీ యాప్‌ల ఆకర్షణ, వాటి అసమానమైన యాక్సెసిబిలిటీలో ఉంది. సాంప్రదాయ లైబ్రరీలు నిర్దిష్ట పని గంటలు, ప్రత్యేక స్థలాలలో పనిచేస్తాయి. కానీ ఈ యాప్‌లు 24/7 అందుబాటులో ఉంటాయి. బిజీగా ఉన్న ప్రొఫెషనల్స్, విద్యార్థులు, పరిశోధకులు, సాధారణ రీడర్స్ రాత్రి, పగలు సమయంలో చదివే వారి షెడ్యూళ్లకు అనుగుణంగా ఎప్పుడంటే అప్పుడు అందుబాటులో ఉంటాయి. రద్దీగా ఉన్న రైలులో ప్రయాణిస్తున్నా లేదా డాక్టర్ కార్యాలయంలో వేచి ఉన్నా, ఒక లైబ్రరీ యాప్ ఖాళీ క్షణాలను జ్ఞాన సమృద్ధి అవకాశాలుగా మార్చగలదు. ఉదాహరణకు, ఓవర్‌డ్రైవ్ అభివృద్ధి చేసిన 'లిబ్బీ యాప్', స్థానిక పబ్లిక్ లైబ్రరీ కార్డ్‌తో ఈ–బుక్‌లు, ఆడియోబుక్‌లను అరువుగా తీసుకోవడానికి అనుమతిస్తుంది. న్యూయార్క్‌లోని ఒక పాఠకుడు సబ్‌వేలో ప్రయాణిస్తూ 'చిమమండా ఎన్‌గోజీ అడిచీ' నవలను చదవగలడు, అదే సమయంలో భారతదేశంలోని గ్రామీణ ప్రాంతంలోని ఒక విద్యార్థి తన ఫోన్‌లో విద్యా జర్నల్‌లను యాక్సెస్ చేయగలడు. భౌగోళిక, ఆర్థిక అంతరాలను తగ్గిస్తూ సాధారణ సౌలభ్యానికి మించి, మొబైల్ లైబ్రరీ యాప్‌లు భౌతిక లైబ్రరీల సేకరణలకు సమానమైన, కొన్ని సార్లు వాటిని అధిగమించే విస్తృత వనరులను అందిస్తాయి.

'హూప్లా', 'స్క్రిబ్డ్' వంటి ప్లాట్ ఫారమ్‌లు బెస్ట్‌సెల్లర్‌లనుండి అస్పష్టమైన విద్యాగ్రంథాల వరకు 'కామిక్స్', 'షీట్ మ్యూజిక్', 'పాడ్‌కాస్ట్‌ల'తో సహా మిలియన్ల కొద్దీ శీర్షికలను అందిస్తాయి. ఈ వైవిధ్యం విభిన్న ఆసక్తులు, అభ్యాస శైలులను తీరుస్తుంది. సాధారణ పాఠకుల నుండి పరిశోధకుల వరకు అందరికీ విలువైనది ఏది కావాలో దానిని అడిగిందే తడవుగా 'అక్షయ పాత్ర లా అందిస్తుంది. ఉదాహరణకు చరిత్ర పరీక్షకు సిద్ధమవుతున్న ఒక ఉన్నత పాఠశాల విద్యార్థి జోస్టర్ యాప్ ద్వారా ప్రాథమిక మూల డాక్యుమెంట్‌లను డౌన్‌లోడ్ చేయగలడు. అదే సమయంలో ఒక తల్లిదండ్రులు లాంగ్ డ్రైవ్ సమయంలో తమ బిడ్డను అలరించడానికి 'లిబ్బీ'పై పిల్లల ఆడియోబుక్‌ను స్ట్రీమ్ చేయవచ్చు. అందుబాటులో ఉన్న కంటెంట్ విస్తృత సమగ్రతను ప్రోత్సహిస్తుంది. ఈ యాప్‌లను విద్య, వినోదానికి అనివార్య సాధనాలుగా మారుస్తుంది. అంతేకాకుండా మొబైల్ లైబ్రరీ యాప్‌లు భౌతిక పుస్తకాలు అందించలేని ఫీచర్ల ద్వారా చదివే అనుభవాన్ని మెరుగుపరుస్తాయి.

అనుకూలీకరించదగిన టెక్ట్ సైజులు, సర్దుబాటు చేయగల బ్యాక్‌గ్రౌండ్ రంగులు, అంతర్నిర్మిత నిఘంటువులు దృష్టి లోపం లేదా భాషా అడెక్కులు ఉన్న పాఠకులకు యాక్సెసిబిలిటీని ప్రోత్సహిస్తాయి. 'కిండిల్', 'గూగుల్ ప్లే బుక్స్' వంటి యాప్‌లు పాఠకుల అభిరుచులకు తగిన భాగాలను హైలైట్ చేయడానికి, నోట్స్ తీసుకోవడానికి, వారి పురోగతిని ఫోన్, ట్యాబ్ లేదా ఈ–రీడర్‌లలో సమకాలీకరించడానికి అనుమతిస్తాయి. సజావుగా చదివే అనుభవాన్ని సృష్టిస్తాయి. ఆడియోబుక్ ఫీచర్లు, 'వేరియబుల్ ప్లేబ్యాక్ స్పీడ్' (ఖుతీఖుఎశ్రీవ జూశ్రీఖుఎమ్ఖుఎని ంజూవవస)ల వంటివి. వినియోగదారులు తమ సొంత వేగంతో కంటెంట్‌ను ఆస్వాదించడానికి అనుమతిస్తాయి. ఈ ఆవిష్కరణలు చదవడాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చడమే కాక, ఆధునిక వినియోగదారుల వేగవంతమైన, బహుళ–పనుల జీవనశైలిని కూడా సమన్వయం చేస్తాయి. అయితే, మొబైల్ లైబ్రరీ యాప్‌ల ఆవిర్భావం సవాళ్ల లేకుండా లేదు. డిజిటల్ డివైడ్‌లు ఇప్పటికీ ఉన్నాయి. చాలా మంది, ముఖ్యంగా సేవలు అందని ప్రాంతాలలో, నమ్మదగిన ఇంటర్నెట్ లేదా అనుకూల పరికరాలకు యాక్సెస్ లేకపోవడం ఒక సమస్య. అదనంగా, కొన్ని యాప్‌లు వినియోగదారు సమాచారాన్ని సేకరించడం వల్ల డేటా గోప్యత గురించి ఆందోళనలు ఉన్నాయి. ఈ సౌకర్యం కొన్ని సందర్భాలలో దుర్వినియోగం కావచ్చు. లైబ్రరీలు అలాగే యాప్ డెవలపర్‌లు సమాన యాక్సెస్‌ను ప్రోత్సహించడం, పారదర్శక గోప్యతా విధానాలను అమలు చేయడం ద్వారా ఈ సమస్యలను పరిష్కరించాలి. ఈ అడ్డంకులు ఉన్నప్పటికీ, మొబైల్ లైబ్రరీ యాప్‌లు సంఘాలను సాధికారపరచే సామర్థ్యం అసాధారణమైనది. 'వరల్డ్‌డర్' వంటి కార్యక్రమాలు, తక్కువ– ఆదాయ దేశాలలో పిల్లలకు ఉచిత ఈ–బుక్‌లను అందించడం ద్వారా, భౌతిక లైబ్రరీలు అరుదుగా ఉన్న ప్రాంతాలలో సాక్షరత, విద్యను పెంపొందించడం ద్వారా జీవితాలను మార్చగలవు. మొబైల్ లైబ్రరీ యాప్‌ల సాంస్కృతిక ప్రభావం వ్యక్తిగత పాఠకులను అధిగమిస్తుంది. జ్ఞానాన్ని సార్వత్రికంగా యాక్సెస్ చేయగలిగేలా చేయడం ద్వారా, ఈ యాప్‌లు విద్య, ప్రచురణలలో సాంప్రదాయ గేట్ కీపింగ్‌ను సవాలు చేస్తాయి. అవి అట్టడుగు స్వరాలను సాధికార పరుస్తాయి, స్వీయ–ప్రచురిత రచయితలకు, అలాగే ఓపెన్– యాక్సెస్ విద్యా రచనలకు వేదికలను అందిస్తాయి. ఇవి బుక్‌స్టోర్ షెల్ఫ్‌లకు ఎప్పటికీ చేరకపోవచ్చు. ఒక గ్రామంలోని రచయిత వాట్‌ప్యాడ్‌పై తమ కథను ప్రచురించి, ప్రపంచవ్యాప్త ప్రేక్షకులను చేరుకోవచ్చు, అదే సమయంలో ఒక పరిశోధకుడు రీసెర్చ్ గేట్‌పై తమ ఆవిష్కరణలను పంచుకోవడం ద్వారా అంతర్జాతీయ సహకారాన్ని ప్రేరేపించవచ్చు. కంటెంట్ సృష్టి, వినియోగం ఈ ప్రజాస్వామ్యీకరణ సాహిత్య దృశ్యాన్ని మార్చివేస్తోంది. మరింత సమగ్రమైన పరస్పర సంబంధిత ప్రపంచాన్ని పెంపొందిస్తోంది.

# విప్లవకారుడు గయా ప్రసాద్

ఎందరో వీరుల త్యాగఫలం మనం నేడు అనుభవిస్తున్న స్వాతంత్ర్యం. భారత దేశ స్వాతంత్ర పోరాటంలో ఎంతోమంది విప్లవ వీరులు మరిచి పోలేని, వెల కట్టలేని త్యాగాలు చేశారు. ఆలాంటి వారిలో భారతీయ స్వాతంత్ర్య సమరంలో చురుకుగా పాలుపంచుకున్న భారతీయ విప్లవకారుడు గయా ప్రసాద్ ఎన్నదగిన వాడు. ఆయన గురించి నేటి తరానికి పెద్దగా తెలియక పోవడం శోచనీ యం. గయాప్రసాద్ కటియార్ (20 జూన్ 1900 10 ఫిబ్రవరి 1993) "హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసియేషన్"కు చెందిన విప్లవ వీరుడు. ఆయన 1900, జూన్ 20వ తేదీన నందరాణి, మౌజీరామ్ దంపతులకు కాన్పూర్ జిల్లా బిల్హౌర్ తాలూకా జగదీష్ పూర్ గ్రామంలో జన్మించాడు. ఉన్నత పాఠశాల విద్య తర్వాత ఇతడు కాన్పూర్లో మెడిసినల్ ప్రాక్టీస్ కోర్సులో చేరాడు. తర్వాత ఆర్య సమాజంలో చేరాడు. హిందుస్థాన్ సోషలిస్ట్ రిపబ్లికన్ అసోసి యేషన్ (హెచ్.ఆర్.ఎస్.ఎ)కు చెందిన ఇతర విప్లవ కారుల వలె ఆయన కూడా 1921లో సహాయ నిరాకరణ ఉద్యమంలో పాల్గొన్నాడు. 1926లో భగత్ సింగ్, రాజ్ గురులు హోలీ పండగ సందర్భంగా జగదీషాపూర్ వచ్చినప్పుడు వారితో ఆయనకు గట్టి అనుబంధం ఏర్పడింది. ఆయన విప్లవ పార్టీ బాంబులు తయారీ కారులకు చోటు కల్పించడం ముఖ్య మైన చర్యగా ఉండేది. ఆయన ఒక మారుపేరుతో వైద్య శాలను ప్రారంభించేవాడు. ఇతర విప్లవ కారులు ఆయన వైద్యశాలలో పనివారుగా నటించేవారు. ఆ వైద్యశాలలో రహస్యంగా బాంబులు తయారటయ్యేవి. ఆ సందర్భంగా రసాయనాల నుండి వచ్చే వాసనను మందులు తయారు చేయడంవల్ల వచ్చిందిగా చుట్టుపక్కల వారు భావించేవారు. డాక్టర్ బి.ఎస్.నిగం అనే మారు పేరుతో ఆయన ఫిరోజ్పూర్లోని తూరి బజార్లో 1928 ఆగస్ట్ 10 నుండి, 1929 ఫిబ్రవరి 9 వరకూ ఒక ఆసుపత్రి ముసుగులో



బాంబుల కారా?నా నడిపాడు. దీనిలో శివ్ వర్మ అనే విప్లవకారుడు రామానారాయణ్ కపూర్ పేరుతో, మహావీర్ సింగ్ ప్రతాప్ సింగ్ పేరుతో, చంద్రశేఖర్ ఆజాద్ పండిత్ జీ పేరుతో, సుఖదేవ్ బలే జర్ పేరుతో, జయదేవ్ అనే విప్లవకారుడు గోపాల్ అనే మారు పేరుతో పనిచేసేవారు. పోలీసుల నిఘా చర్యలు అధికం కావడంతో తమ స్థావరాన్ని పరహాస్పూరు మార్చారు. ఇన్ఫార్మర్ అయిన ఫిరోజ్పూర్ నివాసి కాలూరాం అనే మంగలి స్వంతపని మీద షరహాన్పూర్ వచ్చి అక్కడ డాక్టర్ నిగమ్ టను చూసి, గయా ప్రసాద్ గుర్తించి స్థానిక పోలీసులకు ఈ విషయం తెలియ జేశాడు. 1929, మే 13న పోలీ సులు చౌబే పరి ష్ ప్రాంతంలోని వీరి స్థావరంపై దాడి చేసి శివ్ వర్మ, జయదేవ్ కపూర్లను అరెస్ట్ చేశారు. కాన్పూరుకు వెళ్ళిన గయాప్రసాద్ నిధులు సమకూర్చుకోలేక 1929 మే 15న షహ రన్ పూర్కు తిరిగి వచ్చాటడ. అయితే పోలీసులు చుట్టుముట్టి క్షణాలలో ఆయన చేతికి బేడీలు తగిలించారు. ఆయనను పోలీస్ స్టేషన్కు తరలించే సమయంలో గయాప్రసాద్ తన జేబులోని ఒక కాగితంలో కాకోరీ కుట్ర కేసులో నిందితులు తరఫున వాదించిన లక్నో న్యాయ వాదులు చంద్రభాను గుప్త, మోహన్లాల్ సక్సేనాల పేర్లు ఉండటాన్ని గుర్తు చేసుకుని ఆ కాగితాన్ని ఉండ చుట్టుకుని నోటిలో పెట్టుకుని మ్రింగడానికి ప్రయత్నించాడు. అది గొంతులో అడ్డం పడి విపరీతంగా దగ్గు వచ్చింది. నీరు కావాలని కానిస్టేబులు సంజ్ఞ చేసి నీటితో పాటు ఆ కాగితాన్ని మ్రింగివేశాడు. ఆయనను ఇతర హెచ్.ఆర్.ఎస్.ఎ విప్లవకారులతో కలిపి లాహోర్ తరలించారు. అక్కడ ఆయన నిరాహారదీక్ష చేపట్టాడు. లాహోర్ కుట్ర కేసులో విచారించి జీవిత ఖైదును విధించి అండమాన్ సెల్యులార్ జైలుకు తరలించారు. ఆ జైలులో ఖైదీల పట్ల చూపుతున్న అమానవీయ చర్యలకు నిరసనగా ఆయన అక్కడ కూడా 46 రోజుల పాటు నిరాహారదీక్ష చేశాడు. ఆయన హెచ్.ఆర్.ఎస్.ఎ. సహచరుడు మహావీర్ సింగ్ ఈ సమ్మెలో మరణించాడు. దానితో ఆయనను ఆ జైలు నుండి తరలించారు. మళ్ళీ 1937లో ఆయనను సెల్యులార్ జైలుకు పంపారు. చివరకు 1946లో విడుదల చేశారు. స్వాతంత్ర్యానంతరం కూడా తన విప్లవ ధోరణితో రైతుల, కార్మికుల పక్షాన పోరాడాడు. ఫలితంగా 1958లో 6 నెలలపాటు, మళ్ళీ 1966–68లో ఒకటిన్నర సంవత్సరాలు జైలు జీవితం గడిపాడు. ఆయన 1993, ఫిబ్రవరి 10వ తేదీన మరణించాడు. ఆయన జ్ఞాపకార్థం 2016, డిసెంబర్ 26వ తేదీన భారత తపాలాశాఖ ఒక స్మారక తపాలాబిళ్ళను, ఫస్ట్ డే కవర్‌ను విడుదల చేసింది. 2002లో విడుదలైన "ది లెజెండ్ ఆఫ్ భగత్ సింగ్" అనే సినిమాలో ఆయన పాత్రను నీరజ్ షా పోషించాడు.

# చారిత్రక నాటక పితామహుడు

ఆంధ్ర నాటక రంగానికి ఆధునిక తను ప్రసాదించిన వారిలో ఎన్నదగిన వారు కోలాచలం శ్రీనివాసరావు, ధర్మవరం రామ కృష్ణమా చార్యులు. ఆధునిక ఆంధ్ర నాటక రంగానికి విశిష్ట సేవలు అందించిన ఈ ఇరువురు బళ్ళారికి చెందిన వారే కావడం విశేషం. కోలాచలం శ్రీనివాసరావు (మార్చి 13, 1854 – జూన్ 20, 1919) ప్రముఖ న్యాయవాది. నాటక కర్త, నాటక శాల నిర్మాత, కవి, పరిశోధ కులు, బహు భాషా వేత్త, సంఘ సంస్కర్త, తెలుగు సాహిత్య సేవకులు. కోలాచలం శ్రీనివాసరావు తెలుగు నాట సాహిత్యానికి, తెలుగు నాటక రంగానికి చేసిన సేవ అనన్య సామాన్యం. అనితర సాధ్యం. తెలుగు నాటక కర్తలలో ఉత్తమ శ్రేణి నాటక కర్తగా ప్రసిద్ధులు, నాటక రచనా ప్రయోగాల్లో విజయం సాధించిన వారు. సంఘంలోని దురాచారాలను నిర్మూలించి సంఘ సంస్కరణం చేయడం, వినోదంతో పాటు ప్రజలకు నీతిని బోధించడం, హాస్యం సమ్మిళితం చేసి ప్రేక్షకుల హృదయాలను చూరగొనడం, వీటికి తోడు ప్రధానంగా ప్రజలకు చారిత్రక నాటకాల ప్రదర్శనవల్ల చరిత్ర తెలియ చేయాలన్నది ఆయన లక్ష్యాలు. చారిత్రక రచనలు, సంఘానికి సంబంధించిన రచనలు సమాజానికి అత్యవ సరమని భావించి ఆ దిశగా కృషి చేశారు. అందుకే ఆయన చారిత్రక నాటక పితా మహునిగా పేరెన్నిక గన్నారు. తెలుగు నాటక రంగ అభ్యుదయ, వికాసాలకు తమ జీవితాన్ని అంకితం చేసిన కోలాచలం శ్రీనివాసరావు మల్లినాథ సూరి వంశీయులు. ఆయన పూర్వీకులు విజయనగర సంస్థాన పండి తులు. నాటక సాహిత్యాన్ని స్వాధ్యయనం చేశారు. ఆయన 1854 సంవత్సరం, మార్చి 13న బళ్ళారి జిల్లాలోని హంపి వద్ద కమలాపురం గ్రామంలో అచ్చమ్మ, సేతుపతి శాస్త్రి దంపతులకు జన్మించారు. చిన్న వయసులోనే తెలుగు, కన్నడ, సంస్కృత మరియు ఆంగ్ల భాషలలో పట్టు సాధించారు. 1876లో ఎఫ్.ఏ పరీక్ష ఉత్తీర్ణులై, అనంత పురం జిల్లా గుత్తిలో రెవిన్యూ ఇన్స్పెక్టరుగా పనిచేశారు. 1881లో అనంతపుర మండలం డిప్యూటి కలెక్టరు దగ్గర దివానుగా ఉద్యోగం చేశారు. 1888లో జాతీ యోద్యమ పిలుపునందుకొని ఉద్యోగం వదిలి రెండవ తరగతి ప్లీడరు పరీక్షలో ఉత్తీర్ణుడై బళ్ళారి లో న్యాయవాద వృత్తిని చేపట్టారు. అప్పటి నుండి ఆయన సాహితీ వ్యాసంగంకు అంకితం అయినారు. వృత్తిరీత్యా న్యాయవాది అయినా, నాటక కళ అంటే అత్యంత అభిమానం. రాసిన తళ్ళికోట యుద్ధంలో కీర్తి శేషుడైన రామరాజు కథ ఆధారంగా ఆయన రామరాజు చరిత్ర చారిత్రక రచన చేశారు. మైసూరు రాజ్యము, ప్రతాపాక్బరీయము కూడా చారిత్రక రచనలే.

# సేవా ముసుగులో ఆర్థిక దోపిడీ

విద్య, వైద్యం అందించడంలో తీవ్రమైన అసమానతలు ఉన్నాయి. ప్రభుత్వ – ప్రైవేటు, ప్రభుత్వ– ప్రభుత్వ, ప్రైవేట్ –ప్రైవేట్ విద్య, వైద్య సంస్థల మధ్య నిర్వహణలో, ఏర్పాట్లలో స్పష్టమైన తేడాలు, అసమానతలున్నాయి. నవోదయ విద్యాలయాలు, ఎస్సి, ఎస్‌టి గురుకుల విద్యాలయాలు, సైనిక పాఠశాలలు, రైల్వే పాఠశాలలు, సింగరేణి పాఠశాలలు, కేంద్రీయ విద్యాలయాలు, ఎయిడెడ్ పాఠశాలలు, ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్స్, మున్సిపల్ స్కూల్స్, ప్రభుత్వ పబ్లిక్ స్కూల్స్, కస్తూరీభా బాలికల స్కూల్స్, గిరిజన ఆశ్రమ పాఠశాలలు, సక్సెస్ స్కూల్స్, మోడల్ స్కూల్స్, మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు, క్రైస్తవ మిషనరీ స్కూల్స్, ముస్లిం మైనారిటీ విద్యా సంస్థలు, ప్రైవేట్, కార్పొరేట్ తెలుగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్స్ తదితర ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల నిర్మాణంలో, నిర్వహణలో నెలకొన్న అసమానతలకు ప్రత్యక్ష ఉదాహరణలు. నవోదయ పాఠశాలల పట్ల ఉన్న నమ్మకం, విశ్వాసం జిల్లా పరిషత్ పాఠశాలలపై లేదు. నిర్మాణంతోపాటు, నిర్వాహణాపరమైన లోపాలే దీనికి ప్రధాన కారణం. ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ విద్య–, వైద్య సంస్థల నిర్మాణం, నిర్వహణలో వ్యత్యాసం తీవ్ర స్థాయిలో ఉంది. విద్య, వైద్య రంగాలలో ప్రైవేట్ కార్పొరేట్ యాజమాన్యాలు ఆడిందే ఆట పాడిందే పాట. వీళ్ళకు ప్రజాస్వామిక విలువలు, మానవత విలువలు ఏమీ పట్టవు. ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించరు. విద్య, –వైద్యాన్ని సేవలుగా కాకుండా వ్యాపారంగా నిర్వహించడమే వీరి ప్రధాన లక్ష్యం. విద్య, –వైద్యాన్ని కొనడం, –అమ్మడం ద్వారా కోట్ల రూపాయలు గడించి విద్య, వైద్య వ్యాపార సామ్రాజ్యాన్ని ప్రాంతాలుగా విస్తరించడమే వీరి ప్రధాన ఆశయం. వీరి దృష్టిలో మనీ సంబంధాలే తప్ప మానవ సంబంధాలు ఉండవు. సేవా ముసుగులో ప్రైవేట్– కార్పొరేట్ శక్తులు కొనసాగిస్తున్న ఆర్థిక దోపిడీకి అంతు లేదు. ప్రజాప్రతినిధులను, ప్రభుత్వాలను ప్రభావితం చేస్తూ తమ దోపిడీ మార్గాలను విస్తరించుకుంటూ పదిలపరుచుకుంటున్నారు. ప్రైవేట్ –కార్పొరేట్ విద్య–,(గాతీఅజుఖ్‌వ –జశీతీజూశీతీఖ్‌వ జుఎబఖ్‌ఆశీఅ) వైద్య సంస్థల్లో పని చేసే ఉపాధ్యాయులకు, వైద్యులకు, ఇతర సిబ్బందికి జీతభత్యాలు ప్రభుత్వ సిబ్బందితో పోల్చుకుంటే చాలా తక్కువ. ప్రైవేట్, కార్పొరేట్ విద్య–, వైద్య సంస్థల యాజమాన్యాలు ప్రజలనుండి ఆర్థిక దోపిడీ, సిబ్బంది నుండి శ్రమదోపిడీ నిరాటంకంగా కొనసాగిస్తూ అక్రమ లాభాలను తిరిగి పెట్టుబడిగా పెడుతూ హైటెక్ ప్రచారంతో బహుళ అంతస్థులతో ప్రజలను మురిపిస్తున్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్య–, వైద్య సంస్థల్లో అందరూ అనుకుంటున్నట్లు అంతా బాగుందనేది కూడా ఒక భ్రమ మాత్రమే. ప్రైవేట్–, కార్పొరేట్ యాజమాన్యాలు పిఆర్‌ఓ (దళారులు)లను నియమించుకొని అన్ని గ్రామాలలో తిప్పుతూ విద్యలో రాణిస్తున్న మెరికల్లాంటి విద్యార్థుల జాబితాను సేకరించి డబ్బు, ఉచిత చదువు, భోజనం, వసతి వంటి ప్రలోభాలకు గురిచేస్తూ తమ విద్యా సంస్థలో చేర్చుకుంటున్నారు. ఆ విద్యార్థులు సాధించిన విజయాలను తమ విద్యా సంస్థ సాధించిన విజయాలుగా ప్రచారం చేసుకుంటున్నారు. తల్లి దండ్రులను, విద్యార్థులను, ప్రజలను భ్రమల్లో ముంచుతున్నారు. అప్పటి వరకు విద్యార్థులను తీర్చిదిద్దేందుకు అనేక రకాలుగా శ్రమపడిన ప్రభుత్వ విద్యా సంస్థలను, అక్కడి ఉపాధ్యాయులను అవహేళనకు గురి చేస్తున్నారు. ప్రతి సంవత్సరం మొదటి, ద్వితీయ శ్రేణి విద్యార్థులను ప్రైవేట్ –కార్పొరేట్ యాజమాన్యాలు కొనుగోలు చేయగా, తృతీయ శ్రేణి విద్యార్థులే ప్రభుత్వ పాఠశాలల్లో మిగులుతున్నారు. తృతీయ శ్రేణి విద్యార్థుల ఫలితాలే వాస్తవ ఫలితాలుగా భావించే ప్రజలు ప్రభుత్వ విద్యా సంస్థలపట్ల పెదవి విరుస్తున్నారు. ఎస్ఎస్‌సి, ఇంటర్‌లో కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థల్లో విజయాలు సాధించిన విద్యార్థుల పూర్వచదువు వివరాలను సేకరిస్తే వాస్తవాలు తేటతెల్లమవుతాయి. ప్రైవేట్, –కార్పొరేట్ యాజమాన్యాల జిమ్మిక్కులు బట్టబయలవుతాయి. ప్రభుత్వ ఉపాధ్యాయుల శ్రమవిజయాలు కార్పొరేట్ యాజమాన్యాల వశమవుతున్నాయి. ఈ కారణంచేత నిరంతరం అంకిత భావంతో కష్టపడి పని చేస్తున్న కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయుల కృషి, పట్టుదల కుదేలవుతున్నది. ఈ మొత్తం తతంగంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, –విద్యా సంస్థలు చేయని నేరానికి శిక్ష అనుభవిస్తూ ప్రజలకు దూరమవుతున్న సందర్భం కనపడుతున్నది. విద్య–, వైద్య రంగాలో విచ్చలవిడిగా ప్రైవేట్–, కార్పొరేట్ యాజమాన్యాలు వచ్చి చేరిన తర్వాతే ఈ పరిణామం చోటుచేసుకున్నది. ప్రాథమిక దశ నుండి సాధారణ విద్యార్థులను మెరిట్ విద్యార్థులుగా తీర్చిదిద్దడం ప్రభుత్వ ఉపాధ్యాయుల వంతు కాగా, మెరిట్ విద్యార్థులను ఆశలు ఎర చూపి తమ విద్యాసంస్థల్లో చేర్చుకొని, వారి ద్వారా వచ్చిన విజయాలను తమ విజయాలుగా ప్రచారం చేసుకుంటూ గొప్పలు చెప్పుకోవడం ప్రైవేట్, –కార్పొరేట్ యాజమాన్యాల వంతుగా మారింది. ఈ తంతు 1990 దశకం నుండి ప్రారంభమైంది. కార్పొరేట్ విద్య, వైద్య సంస్థల అధిపతులు ప్రజాప్రతినిధులుగా, ప్రభుత్వ పెద్దలుగా మారడం దుష్పరిణామం. చాలా వరకు ప్రైవేట్–, కార్పొరేట్ సంస్థలు సరైన అనుభవం గాని, అర్హతలు గాని లేని వారితో నిర్వహిస్తున్నారు. అన్ని రకాల వసతులు, సౌకర్యాలు కల్పిస్తున్నట్లు ప్రభుత్వానికి రికార్డులు నివేదిస్తారు. వాస్తవానికి చాలా ప్రైవేట్ –కార్పొరేట్ విద్య, వైద్య సంస్థల్లో సరైన మౌళిక వసతులు లేవనేది యదార్థం. ఇదే సందర్భంలో కొందరు ప్రభుత్వ ఉపాధ్యాయులు బాధ్యతలు విస్మరిస్తున్నారనేది వాస్తవం. నవోదయ విద్యాలయాల్లో చేర్పించడానికి పోటీపడుతున్న తల్లిదండ్రులు ఇతర ప్రభుత్వ విద్యా సంస్థల్లో చేర్పించడానికి ఎందుకు విముఖత వ్యక్తం చేస్తున్నారనేది ఆలోచించవలసిన విషయం. ఈ రెండు విద్యాసంస్థలను ప్రభుత్వమే నిర్వహిస్తున్నది. కాని ఒకే విధంగా నిర్వహించడం లేదు. ఉపాధ్యాయులు తప్ప మిగతా అన్నింటిలో తీవ్రమైన వ్యత్యాసం వుంది. సొసైటీల రూపంలో విద్య, వైద్య రంగాలలోకి ప్రైవేట్–, కార్పొరేట్ శక్తులు ప్రవేశించాయి. సొసైటీలను అడ్డం పెట్టుకొని అనేక రాయితీలు, మినహాయింపులు ప్రభుత్వం నుండి పొందుతున్నారు. విచ్చలవిడిగా, పెద్ద మొత్తంలో విద్యార్థుల నుండి అనేక రకాలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు. ఫీజుల రూపంలో నిర్వహిస్తున్న ఆర్థిక లావాదేవీలకు సంబంధించి ప్రభుత్వానికి ఎలాంటి సమాచారం ఉండదు. ఫీజుల నిర్ణయం, వసూలులో ప్రైవేట్, –కార్పొరెట్ యాజమాన్యాలదే అంతిమ నిర్ణయం. ప్రభుత్వ నియమ నిబంధనలు ఉన్నప్పటికీ వాటిని పాటించిన దాఖలాలు లేవు. నేడు సమాజంలో పేద, అతి పేద, దిగువ మధ్య తరగతి, ఎగువ మధ్య తరగతి, ధనిక, అతి ధనిక వర్గాలుగా ప్రజలు విడిపోయి ఉన్నారు. వారివారి ఆర్థిక– సామాజిక స్థితిగతులను బట్టి విద్య, –వైద్య సదుపాయాలు అందుతున్నాయి. అందరికీ మెరుగైన, నాణ్యమైన, ఒకే విధమైన విద్య, –వైద్య సదుపాయాలు మాత్రం అందడం లేదు. ఇది భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం.

# గల్లి గల్లి తిరుగుతూ సమస్యలు తెలుసుకుంటూ...





- పత్తి గింజలు పెట్టబోతే ఎంత కూలి వస్తుందంటూ మహిళలతో ఆత్మీయ పలకరింపు
- సీసీ రోడ్లు, డ్రైనేజీలు, గృహాలపై ఉన్న విద్యుత్ తీగలు, రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్లు, వివిధ గ్రామాలకు వెళ్లే లింకు రోడ్ల పరిశీలన
- పాఠశాలలో మౌలిక వసతులు బాగున్నాయా అంటూ విద్యార్థులతో మమేకం
- ప్రతి ఉపాధ్యాయుడు చదువు చెప్పడమే కాదు సామాజిక బాధ్యతతో పేద విద్యార్థులకు ఎంతో కొంత చేయాలి
- అన్ని ప్రభుత్వమే చేయాలంటే అవ్వదు, సామాజిక బాధ్యతగా సహాయం చేసి ప్రతి ఒక్కరు గ్రామాభివృద్ధికి పాటుపడాలి
- పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి పేదవానికి సంక్షేమ పథకాలు అందిస్తాం
- పలివెల పర్యటనలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి

**మునుగోడు, (ప్రభాత సూర్య)** అర్హులైన ప్రతి పేదవానికి ఇందిరమ్మ ఇల్లులు ఇప్పించే బాధ్యత నాదని, మొదటి విడతగా కొందరికి వచ్చాయి రెండో విడత లో ఇంకొందరికి ఇస్తామని పార్టీలకతీతంగా నిజమైన లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందించే బాధ్యత నాదన్నారు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి... గురువారం ఉదయం మునుగోడు మండలం పలివెల గ్రామంలో కలియ తిరుగుతూ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు ఎమ్మెల్యే... గ్రామంలో సిసి రోడ్లతో పాటు డ్రైనేజీలు చేపట్టాల్సిన ప్రాంతాలను, ఇళ్లపై నుండి వెళ్తున్న విద్యుత్ తీగలను పరిశీలించారు.. పలివెల నుండి ఊకొండి వెళ్లే రహదారిని, పలివెల నుండి చీకటిమామిడి వెళ్లే రహదారిని పరిశీలించారు... వాడ వాడ తిరుగుతూ మహిళలను ఆత్మీయంగా పలకరించారు... గ్రామంలో వున్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు... ప్రాథమిక పాఠశాలలో చదువుల నాణ్యత పెంచాలని ప్రభుత్వ ఉపాధ్యాయులకు సూచించారు... ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులకు ఫర్నిచర్ లైట్లు ఫ్యాన్లు లేవని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఫర్నిచర్ ఇప్పించే బాధ్యత నాదని, సామాజిక బాధ్యతతో లైట్లు ఫ్యాన్లు మీరే ఇప్పించాలని హితవు పలికారు... ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ పదవ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుంటున్న విద్యార్థులకు తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ పేరు మీద ప్రోత్సహించి మెమెంటోలు అందజేస్తామని తద్వారా ప్రభుత్వ విద్యను ప్రోత్సహించాలని అన్నారు... ప్రభుత్వమే అన్ని చేయాలనుకుంటే అవ్వదని ఈ గ్రామం నుండి బయటికి వెళ్లి అభివృద్ధి చెందిన వ్యక్తులు తమ సామాజిక బాధ్యతగా గ్రామాభివృద్ధికి పాటుపడాలని పిలుపునిచ్చారు... పలివెల గ్రామంలో డ్రైనేజీ సిస్టంను శాస్త్రీయంగా నిర్మించాల్సిన అవసరం ఉందని దానికోసం ప్రణాళికలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు... గృహాల పైన ఉన్న విద్యుత్ తీగలను వెంటనే తొలగించి, గృహాల మధ్యలో రక్షణ కవచం లేకుండా ఉన్న ట్రాన్స్ఫార్మర్లను షిఫ్ట్ చేయాలని విద్యుత్ అధికారులను కోరారు...
గ్రామంలో కొత్తగా ఎంతమంది అర్హులకు పింఛన్లు రావాలి, ఎంతమంది ప్రస్తుతం పింఛన్ తీసుకుంటున్నారు, వీరిలో వృద్ధాప్య పింఛన్లు ఎన్ని, వితంతు పింఛన్లు, గీత కార్మిక పింఛన్లు, చేనేత కార్మిక పింఛన్లు, ఎన్ని ఉన్నాయి ఇంకా ఎన్ని అవసరం ఉన్నాయి అనే విషయాలకు సంబంధించి జాబితాను సిద్ధం చేయాలని ఎంపీడీవోను ఆదేశించారు... గ్రామాలలో బెల్ట్ షాపులను నిర్మూలించిన తర్వాత పరిస్థితులు ఏరకంగా ఉన్నాయని గ్రామ మహిళలను అడిగి తెలుసుకున్నారు... గ్రామాలలో వాతావరణం కొంత మెరుగైందని ఇంకొందరు దొంగచాటుగా అక్కడక్కడ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా... వాటిని పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత గ్రామ మహిళలపైనే ఉందన్నారు. మీ గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసే బాధ్యత నాది... మీ గ్రామంలో బెల్ట్ షాపులు నిర్మూలించే బాధ్యత మీదన్నారు ఈ పర్యటనలో పలివెల కాంగ్రెస్ ముఖ్య నాయకులతో పాటు, మునుగోడు మండల ముఖ్య నాయకులు, గ్రామ కార్యదర్శి ఎంపీడీవో ఎంపీవో విద్యుత్ ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు...

## భూ భారతి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు ఇచ్చిన ప్రతి రైతు సమస్యను పరిష్కరించాలి






గ్రామ సభలలో దరఖాస్తు చేసుకోని వారికి మరోసారి దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం కల్పించాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ

**భువనగిరి,( సూర్య ప్రతినిధి):** భూభారతి రెవెన్యూ సదస్సులో వివిధ సమస్యలపై దరఖాస్తు పెట్టుకున్న ప్రతి రైతు సమస్యను పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వివిధ కారణాల చేత భూభారతి గ్రామ సదస్సులో పాల్గొనక దరఖాస్తు చేసుకొని వారికి కూడా దరఖాస్తును పెట్టుకోవడానికి మరో మారు అవకాశం కల్పించాలని ప్రభుత్వానికి సూచించారు. గురువారం భువనగిరి మండలం రాయగిరి రెవెన్యూ పరిధిలోని ముత్తిరెడ్డిగూడెం, గంగసాని పల్లి, వడాయి గూడెం, జమ్మాపురం, రాయగిరి గ్రామాలకు సంబంధించిన భూభారతి సదస్సు రాయగిరిలో నిర్వహించగా రైతులకు సంబంధించిన వివిధ సమస్యలపైన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భువనగిరి తహాశీల్దార్ అంజిరెడ్డి కి మెమోరండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా నర్సింహ మాట్లాడుతూ గత 50, 60 సంవత్సరాలుగా అనేకమంది దళితులు, గిరిజనులు, పేదలు ప్రభుత్వ భూములను పెద్ద ఎత్తున సాగు చేసుకుంటున్నారని, ఆ భూముల ఆధారంగా తమ కుటుంబాలను పోషించుకుంటున్నారని అన్నారు. కానీ కొందరికి పట్టాలు ఇచ్చారని, కొందరికి నేటికీ ఇవ్వలేదని తెలిపారు. చాలా గ్రామాలను ఉమ్మడి కుటుంబాలు ఉన్నప్పుడు కుటుంబంలోని పెద్ద వారి పేరుతో పట్టా సర్టిఫికెట్స్ ఇచ్చారని కానీ నేడు ఆ కుటుంబాలు సంవత్సరాలు గడుస్తున్న కొద్ది విభజన జరిగాయని భూమి అందరు చేసుకుంటూ బతుకుతున్నారు తప్ప ఒకరి పేరు మీదనే భూమి ఉండడం వారికే పట్టాదారు పాస్బుక్ ఉండడంవల్ల మిగతా కుటుంబాలు ఇబ్బంది పడుతున్నాయని ఇప్పటికైనా ప్రభుత్వం భూమి సేద్యం చేసుకుంటున్న వారందరికీ పట్టా సర్టిఫికెట్లు, నూతన పాస్ బుక్కులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. భువనగిరి మండలంలో భూ పంపిణీ నిషేధం పేరుతో సేద్యం చేసుకుంటున్న ప్రభుత్వ భూములకు కూడా పట్టాదారు పాస్ బుక్కులు ఇవ్వడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి చట్టం పేరుతో పేదలను అనేటి ఇబ్బందులు పెట్టిందని గత ప్రభుత్వం చేసిన తప్పులను సరిదిద్ది ఈ ప్రభుత్వము భూభారతి చట్టంలో పేదలు ఎదుర్కొంటున్న ప్రతి భూ సమస్యను పరిష్కరించాలని కోరారు. భూ సమస్యలపై స్వీకరిస్తున్న దరఖాస్తులను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని సూచించారు. ఈ సదస్సులలో అసైన్మెంట్ భూముల, డి.ఫారెస్ట్ భూముల, రాచకొండ భూముల, కాంధీ షీకుల భూముల, వక్ భూముల సమస్యలను కూడా పరిష్కరించాలని ప్రభుత్వాన్ని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు కూకుట్ల శ్రీశైలం, కొండమడుగు చంద్రయ్య, గౌరయ్య, కృష్ణ, బాలరాజు, స్వామి, వెంకట్ రెడ్డి, మహేందర్ రెడ్డి, సత్తయ్య తో పాటు వివిధ గ్రామాలకు సంబంధించిన రైతులు పాల్గొన్నారు.

## నార్కట్ పల్లి బస్ డిపో ఇంచార్జ్ శ్రీనివాస్ కి వినతి పత్రం అందజేసిన ప్రముఖ వ్యాపార వేత్త నలపరాజు స్వామి

**సంస్థాన్ నారాయణపుర్,( ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ సర్వేల్ గ్రామ ప్రజలు, చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల రాత్రి వేళల్లో ప్రయాణికులు చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. కొత్తుల పురం, అల్లందేవి చెర్వు, సర్వేల్, మల్లారెడ్డిగూడెం, గుజ్జ, కోతుల పురం, పలివెల ఆయా గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దృష్ట్యా దూరపు ప్రయాణం చేసే విద్యార్థులకు అలాగే నిత్యం బ్రతుకు దేరువు కోసం హైదరాబాద్, చౌటుప్పల్ ఆ పైన గ్రామాలకు వెళ్లే వారికి దేశంలోనే మొట్ట మొదటి గురుకుల పాఠశాల అందులో చదివే విద్యార్థి తల్లి తండ్రుల రాక పోకల బస్ సౌకర్యం సమయానికి లేకపోవడంతో చాలా ఇబ్బందికి కావున తక్షణమే పాత పద్దిలోనే బస్ సౌకర్యం కల్పించి రాత్రి సమయంలో సర్వేల్ గ్రామంలోనే ఉండే విధంగా అవకాశం కల్పించాలని నార్కట్ పల్లి డిపో ఇంచార్జ్ కి వినతి పత్రం అందజేసిన ప్రముఖ వ్యాపార వేత్త నలపరాజు స్వామి వారితో పాటు నలపరాజు చంద్ర శేఖర్, నలపరాజు రమేష్, సామ మధుకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.




## విలువలతో కూడిన రాజకీయాలు చేద్దాం

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనసా వాచా కర్మణా అందరం ఒక్కటై ముందుకెళ్దాం

స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గం మొత్తం క్లీన్ స్వీప్ చేయాలి

మునుగోడు నియోజకవర్గ అభివృద్ధి నా ప్రధాన లక్ష్యం

మునుగోడు క్యాంపు కార్యాలయంలో నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు, ( ప్రభాత సూర్య):** రాజకీయ వ్యభిచారం చేయొద్దు విలువలతో కూడిన రాజకీయం చేయాలని నాయకులు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మనసా వాచా కర్మణా అందరం ఏకమై మునుగోడు నియోజకవర్గంలో అన్ని స్థానాలు క్లీన్ స్వీప్ చేయాలని మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో నాంపల్లి మండల ముఖ్య నాయకులు కార్యకర్తల సమావేశం లో నాయకులు కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు... మన కళ్ళ ముందు రెండే రెండు లక్ష్యాలు కనిపిస్తున్నాయని ఒకటి రాబోయే స్థానిక సంస్థల ఎలక్షన్లలో సత్తా చాటడం, మరొకటి నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం అందరం ఏకతాటిపై కొచ్చి అభివృద్ధి చేసుకోవడమన్నారు... దేశం మొత్తం మునుగోడు వైపు చూసే విధంగా మునుగోడు నియోజకవర్గాన్ని రోల్ మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుకోవాలన్నారు... ప్రతి గ్రామంలో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలన్నారు ఈ సమావేశంలో నాంపల్లి మండలంలో ని ముఖ్య నాయకులతోపాటు అన్ని గ్రామాల నుండి వందలాది కార్యకర్తలు హాజరయ్యారు...

## గాంధీ భవన్ లో రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలలో పాల్గొన్న రహీమ్ షరీఫ్




**హైదరాబాద్, ( సూర్య ప్రతినిధి):** హైదరాబాద్ గాంధీ భవన్ లో భావి భారత ప్రధాని,ఏఐసీసీ అగ్రనేత లోక్ సభ నాయకుడు రాహుల్ గాంధీ 55 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో పాల్గొన్న తెలంగాణ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు నిర్మలా రెడ్డి కేకు కట్ చేసి కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గ మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్ కి తినిపించడం జరిగింది. ఈ సందర్భంగా రహీమ్ షరీఫ్ మాట్లాడుతూ భావి భారత ప్రధాని రాహుల్ గాంధీ కి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీ అంబేద్కర్. బాబు జగ్జీవన్ రావ్ చౌరస్తా దగ్గర

కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవ వేడుకలు పాల్గొన్న

తుర్కయంజాల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ కొత్త కురుమ మంగమ్మ శివకుమార్



**తుర్కయంజాల్,జూన్ 19, ప్రభాత సూర్య:** కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు రాహుల్ గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా తుర్కయంజాల్ కూడలిలో మున్సిపాలిటీ లో పార్టీ అధ్యక్షురాలు కొత్త కుర్మ మంగమ్మ శివకుమార్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన అనంతరం పండ్లు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్ మాట్లాడుతూ భారత ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం అన్నివేళలా ప్రజల వైపు నిలిచే నాయకుడు రాహుల్ గాంధీ ని అలాగే నియంతృత్వాన్ని నిలదీస్తూ బిజెపి పాలనలోని లోటుపాట్లను అడుగడుగున ప్రశ్నిస్తూ నిజాయితీతో నిస్వార్థంగా ప్రజాక్షేత్రంలో నిరంతరం పోరాడుతున్న ప్రజానాయకుడని వారి జన్మదినోత్సవం మనందరం జరుపుకోవడం చాలా సంతోషకరం అని రానున్న రోజుల్లో రాహుల్ గాంధీగారే దేశానికి కాబోయే ప్రధాని అని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు రేవల్లి యాదగిరి, గుడ్ల అర్జున్, ఓర్సు శ్రీనివాస్,దుగ్గని శ్యామల,గుండా శ్రీశైలం, లోహిత్ రెడ్డి, ఎరుకలి రవి,జనార్దన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మర్రిగూడ ఓపెన్ టెన్త్... ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం



**ప్రభాత సూర్య మర్రిగూడ** మర్రిగూడ మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆధ్యాయన కేంద్రంలో ఓపెన్ టెన్త్, ఇంటర్ ప్రవేశాలకు పొందేందుకు దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభమైందని పాఠశాల కోఆర్డినేటర్ కళ్ళ శ్రీనివాస్ తెలిపారు. నూతన అడ్మిషన్ కోసం విద్యార్థులు క్యాస్ట్, ఆధార్ కార్డ్, నాలుగు పాస్ ఫోటోలతో స్టడీ సెంటర్లలో జులై 17 లోపు అందజేయాలన్నారు

## కబ్జాకు గురి అయిన చెరువును కాపాడాలి



**ప్రభాత సూర్య మర్రిగూడ** మర్రిగూడ మండలం శివారులో కబ్జాకు గురైన లింగంపల్లి చెరువును పునరుద్ధించాలని కోరుతూ ఇరుపక్కల రైతులు గుణగంటి శ్రీరాములు . వెంకటయ్య గౌడ్ ఇరిగేషన్ శాఖ అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు అక్కడ ఉన్నకట్ట మొత్తం లేబుల్ చేసి భూమిని ఆక్రమించుకున్నట్లు ఫిర్యాదు దారులు పేర్కొన్నారు దీనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కట్టలు పునరుద్ధించాలని గ్రామస్తులు ఇరిగేషన్ శాఖకు ఫిర్యాదు చేయడం జరిగింది

## రాజకీయనేతలకు గుడ్ న్యూస్

### ఏపీలో పెరగనున్న 225 నియోజకవర్గాలు

**విజయవాడ :** తెలుగు రాష్ట్రాల్లో( నియోజకవర్గాల సంఖ్య పెరగనుందా? పునర్విభజన కచ్చితంగా చేపడతారా? కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందా? ఇప్పుడు పొలిటికల్ సర్కిల్లో ఇదే చర్చ నడుస్తోంది. నియోజకవర్గాల పెంపునకు సంబంధించి కదలిక వచ్చింది. కేంద్ర ప్రభుత్వం జన గణనకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ జారీ చేయడంతో తప్పనిసరిగా నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని ప్రచారం సాగుతోంది. జన గణనతో పాటు కుల గణన కూడా చేపట్టనున్నారు. తద్వారా నియోజకవర్గాల పెంపు, రిజర్వేషన్ల కేటాయింపునకు ఈ రెండు అంశాలు దోహదపడతాయని భావిస్తున్నారు. కులగణనకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో.. తరువాత పునర్విభజన ప్రక్రియ చేపట్టి 2029 ఎన్నికలకు వెళ్తారని ప్రచారం జరుగుతోంది. దీంతో ఆశావహుల్లో ఒక రకమైన ఆనందం కనిపిస్తోంది.రాష్ట్ర విభజనజరిగి 11 సంవత్సరాలు అవుతోంది. ఇప్పటికే 2014, 2019, 2024 ఎన్నికలు పూర్తయ్యాయి. అయితే రాష్ట్ర విభజన జరిగిన సమయంలోనే నియోజకవర్గాల పెంపు ఉంటుందని అంతా భావించారు. విభజన హామీల్లో సైతం నియోజకవర్గాల పెంపు విషయాన్ని ప్రస్తావించారు. అయితే ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలి. పునర్విభజన చేపట్టాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం పై ఉంది. కానీ జన గణన, కుల గణన జరగకపోవడంతో దానిపై ముందడుగు వేయలేకపోయింది కేంద్రం. వాస్తవానికి 2011లో చివరిసారిగా జనగణన జరిగింది. ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన చేపట్టాల్సి ఉంది. ఈ లెక్కన 2021లో చేపట్టాల్సిన జనగణన.. కరోనా వైరస్ కారణంగా చేపట్ట లేకపోయారు. దేశంలో వచ్చే ఏడాది రెండు విడతల్లో జనగణన చేపట్టేందుకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. దీంతో తప్పనిసరిగా నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని అంచనాలు వెలువడుతున్నాయి.పునర్విభజనలో భాగంగా ఏపీలో అసెంబ్లీ సీట్లు50 వరకు పెరిగే అవకాశం ఉంది. ప్రస్తుతం 175 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 25 పార్లమెంట్ స్థానాలు కొనసాగుతున్నాయి. ప్రతి పార్లమెంటు స్థానంలో రెండు నియోజకవర్గాల చొప్పున పెరిగే అవకాశం ఉంది. ఈ పునర్విభజన పైనే చాలామంది నేతలు ఆశలు పెట్టుకున్నారు. సాధారణంగా అధికార పార్టీకి పునర్విభజన అనేది ఎంతగానో ఉపయోగపడుతుంది. తమకు అనుకూలంగా పునర్విభజన చేపట్టే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా ఏపీలో కూటమి పార్టీల నేతలు ఎక్కువగా పునర్విభజన పై ఆశలు పెట్టుకున్నారు. 50 అసెంబ్లీ సీట్లు పెరిగితే.. ఆశావహులకు సైతం చాలా సులువుగా సీట్లు కేటాయించవచ్చని పార్టీలు భావిస్తున్నాయి.చివరిసారిగా ఉమ్మడి రాష్ట్రంలో 2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగింది. అప్పట్లో కేంద్రంలో కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం ఉండేది. రాష్ట్రంలో సైతం కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టింది. ఆ సమయంలో అధికార పార్టీకి అనుకూలంగా పునర్విభజన జరిగిందన్న కామెంట్స్ వినిపించాయి. 2009లో ఏపీలో కాంగ్రెస్ పార్టీ రెండోసారి విజయం సాధించడం వెనుక పునర్విభజన ప్రక్రియ దోహద పడిందన్న విశ్లేషణలు కూడా ఉన్నాయి. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఉండడం, కేంద్రంలో టిడిపి కీలక భాగస్వామి కావడంతో తప్పకుండా కూటమికి అనుకూలంగా నియోజకవర్గాల పునర్విభజన జరిగే అవకాశం ఉంది. అయితే 2027 ద్వితీయార్థంలో పునర్విభజన ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

## జగన్ కిం కర్తవ్యం

**విజయవాడ :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ పై ఈ సారి నేతల నుంచి వత్తిడి ఖచ్చితంగా పెరుగుతుంది. ఉచిత పథకాలను మరింతగా ప్రకటించాలని నేతలు ఇప్పటికే అభిప్రాయపడుతున్నారు. జగన్ హామీల విషయంలో చేతులు ముడుచు కూర్చుంటే ఈసారి కూడా అధికారంలోకి రావడం కష్టమేనని ఇప్పటికే కొందరు నేతలు బహిరంగంగానే ప్రకటిస్తున్నారు. ప్రాంతాలకు అతీతంగా ఇటువంటి డిమాండ్లు ఊపందుకున్నాయి. జనం నాడిని పట్టి వెళ్లాలని, అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేస్తామా? లేదా? అన్నది పక్కన పెట్టి అధికారంలోకి రావాలంటే ప్రజల ఆలోచనలకు అనుగుణంగా వెళ్లడం మంచిదని ఇప్పటికే నేతలు అంటున్నారంటే రానున్న కాలంలో వైసీపీ నేతల నుంచి జగన్ పై మరింత వత్తిడి పెరిగే అవకాశముంది. బీజేపీతో పొత్తుకు జగన్ ప్రయత్నించాలని నెల్లూరు జిల్లాకు చెందిన కోవూరు మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు పార్టీలో కలకలం రేపాయి. ఎందుకంటే ఆయన క్షేత్రస్థాయిలో జరిగిన విషయాలను పసిగట్టి ఆ కామెంట్స్ చేసి ఉండవచ్చు. బీజేపీతో పొత్తు పెట్టుకుంటే కేంద్రంలో అధికారంలో ఉండటంతో ఎలక్షనీరింగ్ కు కూడా ఇబ్బందులుండవన్న అభిప్రాయం కావచ్చు. ఎన్నికలో తమ హవా కొనసాగాలంటే బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిందేనని ఆయన అన్నారు. అందులోనూ నిజం లేకపోలేదు. ఎందుకంటే బయట నుంచి మద్దతు ఇచ్చే కంటే ప్రత్యక్షంగా పొత్తు పెట్టుకుంటే తప్పేమిటని కొందరు ప్రశ్నిస్తున్నారు. కానీ జగన్ మాత్రం ఒంటరిగానే పోటీ చేయాలని భావిస్తున్నారు. ఈ డిమాండ్ నేతల్లో పెరిగితే ఏం జరుగుతందన్నది మాత్రం చూడాలి.. ఇక అమరావతిపై మాజీ మంత్రి జోగి రమేష్ కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజధాని అమరావతి విషయంలో వైసీపీ తన నిర్ణయాన్ని మార్చుకోవాలని ఆయన నేరుగానే చెప్పారు. అమరావతిలో అభివృద్ధి చేయకుండా మూడు రాజధానుల నినాదంతో వెళ్లి పదకొండు సీట్లకే పరిమితం కావడానికి రాజధాని అంశం కూడా ఒక కారణమని ఆయన చెప్పకనే చెప్పారు. అమరావతిని మార్చేది లేదని, రాజధానిగా కొనసాగిస్తామని, మూడు రాజధానుల స్థానంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేస్తామని ప్రకటించి ఎన్నికలకు వెళితేనే ప్రయోజనం ఉంటుందని జోగి రమేష్ అన్నారంటే ఆ విషయంలోనూ జగన్ తన నిర్ణయాన్ని మార్చుకుంటారా? అన్నచర్చ జరుగుతుంది. గుంటూరు, కృష్ణా, ప్రకాశం, పశ్చిమ గోదావరి జిల్లా వైసీపీ నేతల్లో ఇదేరకమైన అభిప్రాయం ఉందంటున్నారు పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి కూడా ఉచిత హామీలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. గత ఎన్నికల ప్రచారంలోనే తాను జగన్ కు చెప్పానని, మహిళలకు ఉచితబస్సు ప్రయాణం కల్పిస్తానని చెప్పాలని, మ్యానిఫెస్టోలో చేర్చాలని చెబితే అందుకు జగన్ అంగీకరించలేదన్నారు. ఫలితంగా చంద్రబాబు ఆ నినాదం అందుకుని విజయం సాధించారని కాటసాని రాంభూపాల్ రెడ్డి తెలిపారు. 2014 ఎన్నికల్లోనూ రైతులకు రుణమాఫీ విషయంలో హామీ ఇవ్వాలని కోరామని, అప్పుడు కూడా జగన్ అంగీకరించకపోవడంతో పార్టీ ఓటమిపాలయిందని, ఉచిత హామీల విషయంలో ఈసారి జగన్ తన వైఖరి మార్చుకోక తప్పదంటున్నారు. ఎందుకంటే అధికారంలోకి రావాలంటే ఉచిత హామీలు ఇవ్వాలని నేతలు ఖచ్చితంగా వత్తిడి తెస్తారన్నది వాస్తవం. ఈసారి అధికారంలోకి రాకుంటే ఇబ్బందులు తప్పవని అందుకు చంద్రబాబుకు మించి హామీలు ఇవ్వాలని జగన్ పై వత్తిడి తెస్తారన్నది వాస్తవం.

# తెలంగాణ బిసి నాయకుల పోరాట ఫలితమే జాతీయ కులగణన సర్వే ప్రకటన..!

**సంస్థాన్ నారాయణపూర్, ( సూర్య ప్రతినిధి):** తెలుగు నేలపై మేమెంతో మాకంత వాటా ఇవ్వాల్సిందేనంటూ ఉద్యమించిన ఉద్యమకారులు తెలంగాణ సమాజంలో బిసిల కొరకు ప్రాణత్యాగం చేసే నాయకులు ఉండటం వలన భారత కేంద్ర ప్రభుత్వం తలొగ్గి దేశవ్యాప్తంగా జాతీయ కులగణన సర్వే చేపడతామని ప్రకటన చేసింది.తెలంగాణలో బిసి నాయకుల ఉద్యమ ఫలితంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో కుల గణన చేపట్టి స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాలతో పాటుగా నలబై రెండు శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ రాష్ట్ర అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపిన విషయం అందరికీ తెలిసిందే.కేంద్ర ప్రభుత్వం నేటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థలలో విద్యా ఉద్యోగాలలో ఓబీసీలకు నలబై రెండు శాతం రిజర్వేషన్లను అసెంబ్లీలో పాస్ చేసిన బిల్లును ఆమోదించలేదు కానీ దేశవ్యాప్తంగా జనాభా గణనతో పాటుగా జాతీయ కులగణన చేపడతామని చెప్పడం తెలంగాణ రాష్ట్రంలో ఒక తీన్మార్ మల్లన్న,ఒక ఆర్ కృష్ణన్న,ఒక జాజుల శ్రీనివాస్ లాంటి ఉద్యమకారుల ఉద్యమ ఫలితంగా మనం భావించాలి.స్వాతంత్ర్యం వచ్చింది గానీ దేశవ్యాప్తంగా ఉన్న ఓబిసి మెజారిటీ కులాలకు వచ్చిన స్వాతంత్రంలో రాజకీయ వాటా దక్కాల్సిందే ననే నినాదంతో మూడు దశాబ్దాల నుండి ఉద్యమం మొదలైంది దాని ఫలితమే నేడు జాతీయ కులగణన.పోరాటాలతోనే ప్రజలకు ప్రజాస్వామిక హక్కులు సాధ్యమని నమ్మిన మల్లన్న,ఆర్ కృష్ణన్న,జాజుల శ్రీనివాస్ వంటి వారు మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాన్ని పునికిపుచ్చుకొని ఓబీసీల తరపున ఉద్యమం మొదలుపెట్టాడు.ఈ నాయకుల ఉద్యమ ఫలితంగా నేడు రాష్ట్రంలో ఓబీసీలకు విదేశాలలో స్కాలర్ షిఫ్ తో విద్యనభ్యసంచే అవకాశం దక్కింది.ఓబీసీల గత చరిత్ర చూసుకుంటే దొరల ఘడిలలో జీతాలున్న మనకు




పాలకులుగా ఎందుకు ఉండకూడదని నిరంతరం చైతన్య పరుస్తూ రాజకీయ అధికారం దిశగా ప్రజలను మళ్ళించారు.బీసీల చైతన్యమే నేడు ఒక మల్లన్న,ఒక ఆర్ కృష్ణన్న,ఒక జాజుల శ్రీనివాస్ .ఆ బీసీల చైతన్యమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఓబీసీల కులగణన కేంద్రంలో జాతీయ కులగణన సర్వే ప్రకటన.ప్రపంచ చరిత్రలో ఏ దేశంలోనైనా ప్రజల తరఫున పోరాడే నాయకులు ఉంటేనే ఏదైనా సాధ్యమని చరిత్రను అధ్యయనం చేసిన నాయకులు తెలంగాణ రాష్ట్రంలో బీసీల తరఫున నిలబడి ఓబిసిల రాజ్యాంగబద్ధమైన హక్కులను సాగిస్తున్నారు దానికి ఈ నాయకుల నిస్వార్థ సేవే కారణం.ఓబీసీలను చైతన్యం చేయటం వలనే నేడు దేశంలోని వివిధ రాష్ట్రాలలో ఏ రాజకీయ పార్టీ కూడా ఓబీసీలను విస్మరించే స్థాయిలో లేదు దానికి కారణం ఆ జనాభాకు నిస్వార్థ నాయకులు దొరకడమే.నీ కొరకు జీవిస్తే నీలోనే ఉండిపోతావు ప్రజల కొరకు జీవిస్తే చరిత్రలో మిగిలిపోతావు అనే నినాదం ప్రజల తరఫున నిలబడి నిరంతరం ప్రజల కొరకు పోరాటం చేస్తున్న నాయకులుగా వీరికి చక్కగా వర్తిస్తుందనడంలో సందేహం లేదు.మట్టి పిసికి ఇటుక చేసినోళ్లు మాడు చెక్కలను తింటూ మాగానం దున్నినోళ్ళు గంటలకు కొద్ది గుంటలలో ఉంటూ బట్టలు నేసినోళ్లు తరతరాలుగా ఎట్టి చేసిన వాళ్ళను రాజకీయ అధికారం దిశగా మళ్ళించిన చరిత్ర మన తెలంగాణ బిసి నాయకులది.దొరలే రాజ్యాధికారంలో ఎందుకు ఉండాలే ? దొరసానులే రాజ్యాధికారంలో ఎందుకు ఉండాలి ? శ్రమజీవులు కదా చరిత్ర నిర్మాతలని చెప్పి బడుగు బలహీన వర్గాలను రాజ్యాధికారం దిశగా ప్రజలను చైతన్యం చేసిన ఫలితమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల కులగణన. దేశాన్ని తమ చెమట చుక్కల ద్వారా అభివృద్ధి చేసిన ఓబిసి జనాభాకు రాజ్యాధికారం రాబోవు రోజులు దగ్గర పడుతున్నాయి.మనం కూలీలం కాదు మనం ఎవ్వరికీ బానిసలం కాకూడదు ఇకనుండి మనం రాజ్యాధికారం దిశగా పయనించాలని మహాత్మా జ్యోతిబా పూలే ఆశయాన్ని ఎలుగెత్తి చాటి తెలంగాణ ఓబీసీలను రాజ్యాధికారం దిశగా ప్రయాణించే విధంగా మార్చివేశారు.నిజాయితీ కల్గిన మన బిసి నాయకులు చేసిన పోరాటం వలన ఓబీసీల రాజకీయ రిజర్వేషన్లు అతి తొందరలోనే నేరవేరబోతున్నవి దానికి సంకేతం మొన్న రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన సర్వే రేపు కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జాతీయ కులగణన సర్వే.మన తెలంగాణ రాష్ట్ర బిసి నాయకులు ప్రజల కొరకు చేసిన పోరాటం నేరవేరబోతున్నది ఓబిసిల రాజకీయ రిజర్వేషన్ల కళ నెరవేరబోతుంది.

### ఏఐసీసీ అగ్రనేత, భావి భారత ప్రధాని

# రాహుల్ గాంధీ పుట్టినరోజు వేడుకలు

**రామన్నపేట, ( ప్రభాత సూర్య):** రామన్నపేట మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు-బట్టె సంతోష్ కుమార్ ఆధ్వర్యంలో, ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు రామన్నపేట పట్టణంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన నకిరేకల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్-అధ్యక్షుడు ఏనుగు రఘుమారెడ్డి యువజన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి రామన్నపేట పట్టణంలోని బి. సి కాలనీ-ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు నోట్ పుస్తకాలు,పెన్నులను పంపిణీ చేసారు.. అంగన్ వాడీ-3లో అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొని, విద్యార్థులకు పలుక లను బహుకరించారు.. ఏరియా ఆసుపత్రి లో రోగులను పరామర్శించి, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రఘుమారెడ్డి మాట్లాడుతూ.. భారత దేశం కోసం ప్రాణత్యాగం చేసిన గొప్ప కుటుంబానికి చెందిన నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు.... 150ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీకి నాలుగవ తరం వారసులు ,దేష్ కీ నేత రాహుల్ గాంధీ అని కొనియాడారు.....

భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన 75 యేళ్లలో దాదాపు 50 ఏళ్లకు పైగా ప్రజామోదంతో అధికారంలో ఉండి ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు నడిపించిన కాంగ్రెస్ పార్టీకి నాయకత్వం వహిస్తున్న నాయకుడు రాహుల్ గాందీ అన్నారు. రాహుల్ గాంధీ 2004లో భారత రాజకీయాల్లోకి ప్రవేశించి ఎంపీగా గెలిచి,తదుపరి ఎఐసిసి అధ్యక్షులు గా కాంగ్రెస్ పార్టీ ని అగ్రస్థానంలో ఉంచారన్నారు. భారత్ జోడో యాత్ర పేరిట కాశ్మీర్-కన్యాకుమారి వరకు 3500కిలోమీటర్లకు పైగా పాదయాత్ర చేసి ప్రజా సమస్యలను తెలుసుకొని, పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న గొప్ప నాయకుడు రాహుల్ గాంధీ అన్నారు. న్యాయ యాత్ర ద్వారా పేద అట్టడుగు, వెనుకబడిన ప్రజల కోసం




ప్రజాస్వామ్యాన్ని తిరిగి పొందడానికి జై భీమ్, జై బాపు, జై సంవిదాన్ అనే కార్యక్రమం తో ప్రజలకు రాజ్యాంగం యొక్క గొప్పతనం తేలవాల్సిన అవసరం ఉందని, దాని కోసం ఎనలేని కృషి రాహుల్ గాంధీ చేస్తున్నారని తెలిపారు. రేపటి ఉజ్వల భవిష్యత్తు కోసం భారతదేశ ఆకాంక్షలను నెరవేర్చే నాయకుడు రాహుల్ గాంధీ అని అన్నారు. రాహుల్ గాంధీని రానున్న రోజుల్లో మన దేశ ప్రజల ఆశీర్వాదంతో వారిని ప్రధానమంత్రిగా చూడబోతున్నామని ఆశాభావం వ్యక్తంచేసారు. ఈ కార్యక్రమంలోబీనకిరేకల్ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు పున్న అమరేందర్, చిట్యాల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దామనూరి పృథ్వీ, రామన్నపేట మండల ఉపాధ్యక్షులు కల్లూరి శివ,కందగట్ల రాహుల్, యువజన కాంగ్రెస్ మాజీ మండలధ్యక్షులు గురిజాల మహేష్ రెడ్డి, శివ, మహమ్మద్ జానీ, సబ్బు రాజు, బుర్రి సతీష్, కళ్లెం ధర్మనందన్, సుర్వి నవీన్, పల్లెర్ల రవీందర్ రెడ్డి,అందె చంద్ యాదవ్,జక్కలి రాజు,గోలి అరవింద్,సింగరాజు యశ్వంత్, లెంకల ఉమేష్, లెంకల కోటి, సుర్వి మచ్చగిరి, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బనకచర్ల చుట్టూ రాజకీయం

**తిరుపతి :** బనకచర్ల ప్రాజెక్టు రెండు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కు జల భద్రతను ఇచ్చే కవచంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభివర్ణిస్తుంటే, తెలంగాణకు ఈ ప్రాజెక్టు శాపమని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.గోదావరి నదిలో వృథాగా కలుస్తున్న 3 వేల టీఎంసీల వరద కలుస్తోందని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ఈ మూడు వేల టీఎంసీలలో 200 టీఎంసీల వరద నీటిని కరవు పీడిత ప్రాంతం రాయలసీమతోపాటు, ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు తరలించడం ప్రాజెక్టు లక్ష్యం. ఇది కరవు ప్రాంతాలను సస్యశ్యామలం చేయడంతోపాటు ఏపీకి తాగునీటి కొరత తీర్చేందుకు ఉద్దేశించి ఈ ప్రాజెక్టుకు రూపకల్పన చేశారు. దాదాపు 80 లక్షల మందికి సురక్షిత తాగునీరు అందుబాటులోకి వస్తుంది. వ్యవసాయ పరంగా చూస్తే సుమారు 7.5 లక్షల నుండి 12 లక్షల ఎకరాల వరకు కొత్తగా సాగు నీరు అందించవచ్చని నివేదికలు సూచిస్తున్నాయి. ఇది రాయలసీమకు వరప్రదాయినిగా చెప్పవచ్చు. వ్యవసాయ ఉత్పత్తులు ఈ ప్రాంతంలో గణనీయంగా పెరిగే అవకాశం ఉంటుందని ఏపీ ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. దీంతో పాటు ఇప్పటికే ఉన్న 22.59 లక్షల ఎకరాల ఆయకట్టును సాగునీటిని స్థిరీకరించవచ్చు. కృష్ణా డెల్టాలో 13.08 లక్షల ఎకరాలకు, నాగార్జునసాగర్ కుడి కాలువ కింద 8 లక్షల ఎకరాలకు సాగునీటి స్థిరీకరణకు ఈ బనకచర్ల ప్రాజెక్టు ఉపయోగపడుతుందని అంచనా. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏపీ పారిశ్రామిక అవసరాల కోసం 20 టీఎంసీల నీటిని వినియోగించుకోవచ్చు. ఇది పారిశ్రామిక అవసరాలను తీర్చే ప్రాజెక్టు కూడా. కొత్త పరిశ్రమలు స్థాపించేందుకు ఇది దోహదం చేస్తుంది. సెంట్రల్ వాటర్ కమిషన్‌కు బనకచర్ల ప్రాజెక్టుపై "ప్రీ-ఫీజిబిలిటీ రిపోర్ట్ " ను ఏపీ ప్రభుత్వం 2025, మే 22న సమర్పించింది. దీనిపై కేంద్ర జల సంఘం దృష్టి సారించింది. దీనిపై డిటైల్డ్ ప్రాజెక్టు రిపోర్ట్ ను సమర్పించడానికి ఏపీ నీటిపారుదల శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. పర్యావరణ అనుమతులు ఈ ప్రాజెక్టుకు కీలకమైనవి. ఈ క్రమంలో కేంద్ర పర్యావరణ నిపుణుల అంచనా కమిటీ జూన్ 17, 2025న సమావేశాన్ని నిర్వహించింది. ఇందులో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం - పర్యావరణ ప్రభావంపై ప్రాథమికంగా చర్చించింది. ఈ ప్రాజెక్టుకు మంజూరు చేయాలని ఏపీ ప్రభుత్వం విజ్ఞప్తి చేస్తోంది. ఈ అనుమతుల కోసం ఏపీ ప్రభుత్వం తీవ్రంగా కసరత్తు చేస్తోంది. అంతే కాకుండా, ఈ ప్రాజెక్టుకు నిధుల సమీకరణ కోసం జలహారతి కార్పొరేషన్‌ను ప్రభుత్వం ఏర్పాటు చేసింది.పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు అనేది గోదావరి-కృష్ణా-పెన్న నదులను అనుసంధానం చేసే ప్రణాళిక. గోదావరి నీటిని పెన్నా బేసిన్‌కు తరలించడం ముఖ్య లక్ష్యం. మూడు దశలుగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. పోలవరం నుండి కృష్ణా నది వరకు తొలి దశగా, కృష్ణా నది నుంచి బొల్లపల్లి రిజర్వాయర్ వరకు రెండో దశగా, బొల్లపల్లి రిజర్వాయర్ నుంచి బనకచర్ల రెగ్యులేటర్ వరకు మూడో దశగా నిర్మాణాన్ని చేపట్టేలా ఏపీ ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇలా గోదావరి వరద జలాలను గోదావరి బేసిన్ నుంచి పెన్నా బేసిన్‌కు తరలించి రాయలసీమ, ప్రకాశం, నెల్లూరు జిల్లాలలో వినియోగించడం ఈ ప్రాజెక్టు లక్ష్యం.బనకచర్ల కరువు పీడిత రాయలసీమకు పునరుజ్జీవం కల్పించే ప్రాజెక్టు. 2027 నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేయాలని ఏపీ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఏపీలో జలవనరులు మరింత పెరుగుతాయి. తద్వారా కలిగే నీటి సమృద్ధి వల్ల వ్యవసాయ రంగంలో ఏపీ విప్లవాత్మకమైన అభివృద్ధి సాధించే వీలుంటుంది. ఏపీ స్థూల దేశీయోత్పత్తి పెరుగుతుంది. గ్రామీణ ఆర్థిక వ్యవస్థలు బలోపేతం అవుతాయి. వలసలు తగ్గి ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి. వ్యవసాయ రంగానికి మాత్రమే కాకుండా పారిశ్రామిక అవసరాలకు ఈ ప్రాజెక్టు నీటిని వినియోగించనున్నారు. తద్వారా పారిశ్రామిక రంగం అభివృద్ధి దిశగా పయనిస్తుంది. మొత్తం మీద ఏపీ సమగ్రాభివృద్ధికి బనకచర్ల ప్రాజెక్టు కీలకం అని చెప్పాలి

## బిజినెస్

### మళ్లీ పెరిగిన బంగారం ధరలు



బంగారానికి మళ్లీ రెక్కలు వచ్చేశాయి. ఇరాన్ – ఇజ్రాయెల్ దాడుల నేపథ్యంలో పెట్టుబడులకు సేఫ్ అయిన బంగారం వైపు ఇన్వెస్టర్లు చూస్తుండటంతోబంగారం ధర లక్ష మార్కు దాటి పరుగులు తీస్తోంది. బంగారం ధరలు ఆల్‌టైమ్ గరిష్టంలో ట్రేడ్ అవుతున్నాయి. అంతర్జాతీయంగా ఈక్విటీ మార్కెట్లపై ఒత్తిడి, ముడిచమురు ధరలు పెరగడం వంటి అంశాలు పసిడి ధరల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి. వెండి ధరలు కూడా గరిష్ట స్థాయిల్లోనే కొనసాగుతున్నాయి. తాజాగా.. కూడా బంగారం ధరలు పెరిగాయి.. జూన్ 19 2025 గురువారం ఉదయం వరకు పలు వెబ్‌సైట్లలో నమోదైన ధరల ప్రకారం.. దేశీయంగా 24 క్యారెట్ల బంగారం పది గ్రాముల ధర 1,01,080 ఉండగా.. 22 క్యారెట్ల ధర 96,650 లుగా ఉంది. బంగారం రూ. 170 మేర ధర పెరిగింది. వెండి కిలో పై రూ.1000 పెరిగి.. రూ.1,12,000లుగా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,01,080 ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,650 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,21,000లుగా ఉంది.విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,080 ఉంటే.. 22 క్యారెట్ల ధర రూ.92,650లుగా ఉంది. కిలో వెండి ధర రూ.1,22,000 లుగా ఉంది.ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర రూ.1,01,210, 22 క్యారెట్ల ధర రూ.92,800 లుగా ఉంది. మరోవైపు కిలో వెండి ధర రూ.1,12,000లుగా ఉంది.ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.1,01,080, 22 క్యారెట్ల ధర రూ.92,650 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,12,000లుగా ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1,01,080 లు ఉండగా.. 22 క్యారెట్ల ధర రూ.92,650 లుగా ఉంది. వెండి ధర కిలో రూ.1,22,000 లుగా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1,01,080, 22 క్యారెట్ల ధర రూ.92,650 గా ఉంది. వెండి ధర కిలో రూ.1,12,000 లుగా ఉంది.

### విప్రో ఇన్‌ఫ్రా ఇంజనీరింగ్‌కు ఫ్రెంచ్ కంపెనీలో మెజారిటీ వాటా



ఫ్రాన్స్‌కు చెందిన విమానాల విడిభాగాల తయారీదారు లౌక్ గ్రూప్‌లో మెజారిటీ వాటా కొనుగోలు చేస్తున్నట్లు ఇంజనీరింగ్ అండ్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ విప్రో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇంజనీరింగ్ (డబ్ల్యూఐఎన్) బుధవారం తెలిపింది. ప్రస్తుతం ప్యారిసలో జరుగుతున్న ఎయిర్‌షోలో ఇరువర్గాలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. అయి తే, ఎంత వాటా, ఎంతకు కొనుగోలు చేస్తున్న వివరాలను మాత్రం డబ్ల్యూఐఎన్ వెల్లడించలేదు. మరికొద్ది నెలల్లో ఈ కొనుగోలు ఒప్పందం పూర్తి కావచ్చని అంచనా. ఈ డీల్ పూర్తయ్యాక కంపెనీ పేరును విప్రో లౌక్‌గా మార్చనున్నారు. 50 ఏళ్ల నాటి కుటుంబ యాజమాన్య సంస్థ అయిన లౌక్ గ్రూప్.. పలు అంతర్జాతీయ ఏరోస్పేస్ కంపెనీలకు విమానాల విడిభాగాలను సరఫరా చేస్తోంది. హైదరాబాద్‌కు చెందిన రఘు వంశీ ఏరోస్పేస్ గ్రూప్ ప్రస్తుతం పారిసలో జరుగుతున్న 55వ అంతర్జాతీయ ఎయిర్ షోలో తన ఆధునిక ఢిఫెన్స్ అండ్ ప్రొపల్షన్ టెక్నాలజీలను ప్రదర్శించింది. దేశీయంగా తయారు చేసిన మైక్రో టర్బోజెట్ ఇంజన్ల నుంచి హై పెర్‌ఫార్మెన్స్ కామికేజ్ డ్రోన్లను ప్రదర్శనలో ఉంచినట్లు కంపెనీ తెలిపింది.

# ఖాళీగా ఉంటే కుదరదు

## టీసీఎస్ ఉద్యోగులకు కొత్త విధానం

ఏ సంస్థ అయినా ప్రగతి పథంలో పయనించడానికి ఉద్యోగుల పనితీరు చాలా కీలకం. వారందరూ ఆ సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా విధులు నిర్వర్తించినప్పుడే ఉన్నత స్థానానికి చేరుకుంటుంది. దీని వల్ల ఆ కంపెనీతో పాటు ఉద్యోగులకు కూడా ఎంతో ప్రయోజనం కలుగుతుంది. దీనిలో భాగంగా టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) తన ఉద్యోగుల కోసం కొత్త పని విధానం తీసుకువచ్చింది. దాని ప్రకారం ప్రతి ఉద్యోగికి ఏడాదికి కనీసం 225 రోజులు క్లయింట్ ప్రాజెక్టుల్లో పనిచేయాలి. గరిష్టంగా 35 రోజులు మాత్రమే బెంచ్ (ప్రాజెక్టు లేని సమయం)లో ఉండవచ్చు. ఈ విధానం జూన్ 12 నుంచి అమల్లోకి వచ్చింది. ఉద్యోగుల ఖాళీ సమయాన్ని తగ్గించి, సంస్థ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేసేలా ప్రోత్సాహించడం దీని ప్రధాన ఉద్దేశం. ది రిసోర్స్ మెనేజ్ మెంట్ గ్రూప్ (ఆర్ఎంజీ) గ్లోబల్ హెడ్ చంద్రశేఖరన్ రామ్ కుమార్ ఈ కొత్త పని విధానాన్ని రూపొందించారు. టీసీఎస్ లోని శ్రామిక శక్తి విస్తరణను ఆర్ఎంజీ పర్యవేక్షిస్తుం ది. ప్రతి ప్రాజెక్టుకు ప్రతిభ కలిగిన వారిని కేటాయించేలా చూస్తుంది. ఉద్యోగులందరికీ అన్ని సమయాల్లో ప్రాజెక్టులు




కేటాయిస్తుంది. కొత్త విధానం వల్ల అనేక ప్రయోజనాలు కలుగుతాయని ఆ సంస్థ ప్రతినిధులు చెబుతున్నారు. ఉద్యోగులు ఎక్కువ కాలం బెంచ్ లో ఉంటే జీతం, కెరీర్ గ్రోత్, విదేశీ అవకాశాలు తదితర వాటిపై ప్రతి కూల ప్రభావం పడుతుందన్నారు. కొత్త నిబంధనల ప్రకారం ప్రాజెక్టు లేని ఉద్యోగులు తమకు తాముగా పని వెతుక్కోవాలి. అంటే బెంచ్ లో ఉన్న ఉద్యోగి తమ యూనిట్ లేదా, రీజినల్ ఆర్ఎంజీని సంప్రదించాలి. సంస్థ అందించే అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. తద్వారా తమ నైపుణ్యాలను పెంచుకునేందుకు చర్యలు తీసుకోవాలి. బెంచ్ లో ఉండే ఉద్యోగులు రోజుకు 4 నుంచి 6 గంటల పాటు టీసీఎస్ ఐఇవాల్వ్, ఫ్రోస్కో ప్లే, వీఎల్ఎస్ వంటి అంతర్గత ప్లాట్ ఫాంలతో పాటు, లింక్డ్ ఇన్ వంటి బయట వాటిని నేర్చుకోవాలి. ఆర్ఎంజీ సిఫారసు చేసిన విధంగా వ్యక్తిగత సెషన్లకు హాజరుకావాలి. టీసీఎస్ లో పనిచేసే ఉద్యోగులం దరూ తప్పనిసరిగా ఆఫీసుకు రావాలని నిబంధనలు చెబుతున్నాయి. వారందరూ ఆఫీసు నుంచి పని చేయాల్సి ఉంటుంది. వర్క్ ఫ్రం హెూమ్, ఫ్లెక్సిబుల్ పని ఏర్పాట్లకు అనుమతి ఇవ్వరు.

## పాత షేర్ సర్టిఫికెట్ కనిపించిందా..?

# దాన్ని వదిలేస్తే నష్టపోయినట్టే!

పాత ఇంటిని బాగు చేస్తున్నప్పుడో, బీరువాలు, పెట్టెలను సర్దు తున్నప్పుడో మన తాత, తండ్రుల నాటి అనేక వస్తువులు బయ టపడుతుంటాయి. వాటిలో పాత ఫొటోలు, ఆనాటి వస్తువులు, పాత షేర్ సర్టిఫికెట్లు కూడా దొరుకుతుంటాయి. ఫొటోలు, వస్తువులను దాచుకున్నా పాత షేర్ సర్టిఫికెట్లను మాత్రం బయట పడేస్తుంటారు. ఎందుకంటే అవి ఇప్పుడు పనికిరావని భావిస్తారు. ప్రస్తుతం డీమ్యాట్ ఖాతాల ద్వారానే షేర్ల అమ్మకా లు, కొనుగోలు జరుగుతున్నాయి. లావాదేవీలన్నీ ఆన్ లైన్ లోనే పూర్తవుతున్నాయి. అయితే పాత షేర్ సర్టిఫికెట్ల వాటాల ను కూడా ప్రస్తుతం డీమ్యాట్ ఖాతాలోకి జమ చేసుకోవచ్చు. పెట్టుబడిదారులు తమ షేర్లు, సెక్యూరిటీలను ఎలక్ట్రానిక్ రూ పంలో డీమ్యాట్ ఖాతాలో దాచుకుంటారు. దీని వల్ల భౌతిక పత్రాల అవసరం ఉండదు. సెక్యూరిటీలు, షేర్లను కొనుగోలు చేయడం, అమ్మడం చ్చాలా సులభంగా జరుగుతుంది. మీరు షేర్లు కొంటే డీమ్యాట్ ఖాతాలో జమ అవుతాయి. విక్రయిస్తే మీ ఖాతా నుంచి బయటకు వెళ్లిపోతా యి. ఇదంతా నేటి ఆధునిక ప్రక్రియ. గతంలో షేర్లను సర్టిఫికెట్ల రూపంలో అం దజేసేవారు. అలాంటి పాత షేర్లను డీమెటీరియలైజేషన్ ద్వారా డీమ్యాట్ ఖాతాలో జమ చేయవచ్చు. పాత షేర్ సర్టిఫికె




ట్లను, భౌతిక వాటాలను డీమెటీరియలైజేషన్ ద్వారా డీమ్యాట్ ఖాతాలోకి మార్చుకోవడం చాలా ముఖ్యం. మీ షేర్లకు మెరుగైన భద్రత లభిస్తుంది. భౌతికంగా ఉంటే దొంగతనం, నష్టం, ఫోర్జరీ జరిగే అవకాశం ఉంటుంది. వాటిని ఎలక్ట్రా నిక్స్ రూపంలో మార్చుకుంటే ఎలాంటి ఇబ్బంది ఉండదు. మీ వాటాలను చాలా సులభంగా పర్యవేక్షించుకోవచ్చు. అన్నింటినీ ఒకే చోట చూడవచ్చు. తద్వారా పోర్టుఫోలియో నిర్వహణ సజావుగా జరుగుతుంది. డీమెటీరియలైజేషన్ గురించి చాలామందికి తెలియదు. దీంతో పాత షేర్ సర్టిఫికెట్లను నిర్లక్ష్యం చేస్తుంటారు. ఇలాంటి వారికి ఆన్ లైన్ బ్రోకింగ్ యాప్ అయిన జెరోదా సాయం చేస్తుంది. కేవలం మూడు దశల ప్రక్రియతో భౌతిక షేర్లను డీమెటీరియలైజేషన్ చేసుకోవచ్చు. దీని కోసం అవసరమైన పత్రాలను సిద్ధం చేసుకోవాలి. ఆన్ లైన్ ధ్రువీకరణ కోసం అన్ని పత్రాలు సమర్పించాలి. అంటే పూర్తి చేసిన డీమెటీరియలైజేషన్ అభ్యర్థన ఫారం (డీఆర్ఎఫ్), పాన్ కార్డు కాపీ, ఒరిజనల్ షేర్ సర్టిపికెట్లు, చిరునామా రుజువు పత్రాలు అందజేయాలి. డాక్యుమెంట్లు అందజేసిన తర్వాత సుమారు 25 రోజుల్లో పని పూర్తవుతుంది.

## భారత్‌కు తొలి పరీక్ష..!

# రేపటి నుంచి ఇంగ్లండ్‌తో టెస్ట్

టీమిండియా–ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగే ఐదు టెస్టుల సిరీస్ ప్రారంభం కానున్నది. జూన్ 20న లీడ్స్‌లోని హెడింగ్లీ మైదానంలో శుక్రవారం నుంచి తొలి టెస్ట్ మొదలవనున్నది. ఇప్పటికే భారత జట్టు లీడ్స్ చేరగా.. ఆతిథ్య ఇంగ్లండ్ జట్టు హెడింగ్లీలోనే శిబిరం ఏర్పాటు చేసుకున్నది. ఈ నేపథ్యంలో హెడింగ్లీ పిచ్ స్వభావం ఎలా ఉంటుందనే దానిపై చర్చ మొదలైంది. లీడ్స్ గ్రౌండ్ హెడ్ రిచర్డ్ రాబిన్సన్ వివరాలు వెల్లడించారు. 'ప్రస్తుతం వాతావరణం పొడిగా ఉంది. ఫలితంగా మంచి బ్యాటింగ్ పిచ్ తయారైంది. తొలి రోజు పేసర్లకు సహకరిస్తే, ఆపై పిచ్ నెమ్మదిగా మారే అవకాశం ఉంది' అని వెల్లడించారు. ఇంగ్లాండ్ జట్టు అనుసరిస్తున్న 'బజ్‌బాల్' ఆటశైలికి అనుకూలంగా ఉంటుందన్నారు. అయితే, ఈ పిచ్ యువ భారత బ్యాటింగ్ లైనప్‌కు పరీక్షగా మారవచ్చని రాబిన్సన్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో ఈ మైదానంలో భారత్ ఎక్కువగా మ్యాచ్‌లు ఆడకపోవడం, ఈసారి టెస్ట్ సిరీస్ తొలి మ్యాచ్ ఇక్కడే జరగడం విశేషం. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీలు టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన నేపథ్యంలో.. యువ ఆటగాడు శుభ్‌మన్ గిల్ టీమిండియా టెస్ట్ కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టాడు. ఈ మ్యాచ్‌లో జడేజా, కేఎల్ రాహుల్ వంటి సీనియర్లు కీలక పాత్ర పోషించనున్నారు. యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్‌లకు కీలక అవకాశంగా మారనుంది. ఇదిలా ఉంగా.. తొలి టెస్టు



ఇప్పటికే ఇంగ్లండ్ జట్టును ప్రకటించింది. బెన్ స్టోక్స్ సారథ్యంలోని ఇంగ్లండ్ ఐదుగురు స్పెషలిస్ట్ బ్యాటర్లు, ఇద్దరు పేస్ ఆల్‌రౌండర్లు, ఒకే ఒక స్పిన్నర్, ముగ్గురు పేసర్లతో బరిలోకి దిగనుంది. జాక్ క్రాలె, బెన్ డకెట్, ఒలీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జెమీ స్మిత్, క్రిస్ వోక్స్, బ్రైడన్ కార్స్, జోష్ టంగ్, షోయబ్ బషీర్‌కు జట్టులో చోటు కల్పించింది. మరో వైపు భారత జట్టు కూర్పుపై కసరత్తు చేస్తున్నది.

### ధోని వరల్డ్ రికార్డుపై కన్నేసిన పంత్

టీమిండియా యువ ఆటగాడు రిషభ్ పంత్ భారత దిగ్గజ కెప్టెన్, లెజెండరీ వికెట్ కీపర్ బ్యాటర్ మహేంద్ర సింగ్ ధోని ప్రపంచ రికార్డుపై కన్నేశాడు. ఇంగ్లండ్ గడ్డ మీద సరికొత్త చరిత్ర సృష్టించేందుకు 267 పరుగుల దూరంలో నిలిచాడు. ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025–27లో భాగంగా భారత్– ఇంగ్లండ్ శుక్రవారం నుంచి ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో తలపడనున్నాయి. ఈ సిరీస్‌తో టీమిండియా సారథిగా శుబ్‌మన్ గిల్ ప్రస్థానం మొదలుకానుండగా.. వికెట్ కీపర్ బ్యాటర్ రిషభ్ పంత్ వైస్ కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. కాగా 2018లో టీమిండియా తరఫున టెస్టుల్లో అరంగేట్రం చేసిన పంత్.. ఇంగ్లండ్‌తో తన తొలి మ్యాచ్ ఆడాడు. ట్రెంట్ బ్రిడ్జి వేదికగా నాడు ఇంగ్లండ్‌తో జరిగిన మూడో టెస్టులో పంత్ రెండు ఇన్నింగ్స్‌లో వరుసగా 24, 1 పరుగు చేశాడు. ఈ మ్యాచ్‌లో టీమిండియా 203 పరుగుల భారీ తేడాతో గెలిచింది. అరంగేట్రంలో అంతంత మాత్రంగానే ఆడిన పంత్.. ఇంగ్లండ్ మీద ఆ తర్వాత మెరుగైన ప్రదర్శన ఇచ్చాడు. ఇప్పటి వరకు మొత్తంగా అక్కడ




ఎనిమిది టెస్టు మ్యాచ్‌లు ఆడిన పంత్ 511 పరుగులు చేశాడు. ఇందులో రెండు శతకాలు కూడా ఉన్నాయి. ఇక ఇంగ్లండ్‌లో అత్యధిక పరుగులు చేసిన పర్యాటక జట్ల వికెట్ కీపర్ల జాబితాలో 27 ఏళ్ల పంత్ ప్రస్తుతం తొమ్మిదో స్థానంలో ఉన్నాడు. ఈ లిస్టులో టీమిండియా లెజెండ్ ధోని అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఇంగ్లండ్‌లో ధోని మొత్తంగా 778 పరుగులు సాధించాడు. అతడిని అధిగమించాలంటే.. పంత్ ఇంకో 267 పరుగులు చేయాలి. తాజా పర్యటనలో భాగంగా టీమిండియా ఐదు టెస్టులు ఆడనున్న నేపథ్యంలో.. పంత్ గనుక బ్యాట్ ఝులిపిస్తే ఇదేమీ అంతకష్టం కాబోదు. మరి.. ఈ ఉత్తరాఖండ్ బ్యాటర్ ఈసారి ధోని వరల్డ్ రికార్డును బ్రేక్ చేస్తాడేమో చూడాలి!! కాగా రిషభ్ పంత్ టీమిండియా తరఫున ఇప్పటి వరకు 43 టెస్టు మ్యాచ్‌లు ఆడి 2948 పరుగులు చేశాడు. ఇందులో ఆరు శతకాలు, 15 హాఫ్ సెంచరీలు ఉన్నాయి.

## స్పోర్ట్స్

### గిల్ కచ్చితంగా ట్రోఫీతోనే తిరిగి వస్తాడు: టీమిండియా దిగ్గజం



భారత టెస్టు క్రికెట్‌లో కొత్త శకం ఆరంభం కానుంది. దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి, లెజెండరీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, కెప్టెన్ రోహిత్ శర్మ వంటి దిగ్గజాల నిష్క్రమణ తర్వాత.. యువ ఆటగాడు శుబ్‌మన్ గిల్ సారథ్యంలో భారత జట్టు ఇంగ్లండ్ గడ్డ మీద తొలి టెస్టు సిరీస్ ఆడబోతోంది. లీడ్స్‌లో శుక్రవారం నుంచి ఇరుజట్ల మధ్య పోటీ ఆరంభం కానుంది. అయితే, ఇంగ్లండ్‌లో టెస్టు సిరీస్ గెలవడం అంత సులువేమీ కాదు. ఇప్పటి వరకు టీమిండియా కేవలం మూడుసార్లు మాత్రమే అక్కడ విజయపతాక ఎగురవేసింది. 1971లో అజిత్ వాడేకర్ సారథ్యంలో.. 1986లో కపిల్ దేవ్ కెప్టెన్సీలో.. చివరగా 2007లో రాహుల్ ద్రవిడ్ నాయకత్వంలో ఇంగ్లండ్‌ను తమ స్వదేశంలో భారత్ ఓడించగలిగింది. ఈ నేపథ్యంలో.. కఠిన సవాలుకు సిద్ధమైన గిల్ సేన.. సొంతగడ్డపై మరింత పటిష్టంగా కనిపించే స్టోక్స్ బృందాన్ని ఏ మేరకు కట్టడి చేస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఈ క్రమంలో టీమిండియా దిగ్గజం కపిల్ దేవ్ భారత జట్టు కొత్త సారథి శుబ్‌మన్ గిల్‌ను ఉద్దేశించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. గిల్ తప్పక ట్రోఫీతో తిరిగి వస్తాడని ధీమా వ్యక్తం చేశాడు. ఈ మేరకు.. "అతడు ప్రతిభావంతుడైన ఆటగాడు. ఇప్పుడు భారత జట్టుకు కెప్టెన్ అయ్యాడు. కచ్చితంగా ట్రోఫీతోనే అతడు ఇంగ్లండ్ నుంచి తిరిగి వస్తాడు. మనల్ని గర్వపడేలా చేస్తాడు. టీమిండియాకు గుడ్‌లక్. మనోళ్లు విజేతలుగా తిరిగి వస్తారు. వారికి ఆ సత్తా ఉంది" అని కపిల్ దేవ్ టైమ్స్ ఆఫ్ ఇండియాతో వ్యాఖ్యానించాడు.

విచిత్రంగా అనిపించింది..

టీమిండియా– ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్‌ను పటౌడీ ట్రోఫీగా పిలిచేవారు. అయితే, తాజాగా దీనికి ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు టెండుల్కర్–ఆండర్సన్ ట్రోఫీగా నామకరణం చేసింది. ఈ విషయంపై స్పందించిన కపిల్ దేవ్.. "నాకైతే ఇది విచిత్రంగా అనిపించింది. ఇలా కూడా జరుగుతుందా అని ఆశ్చర్యం వేసింది. మరేం పర్లేదు. క్రికెట్‌లో అన్నీ జరుగుతాయి. క్రికెట్ అంటే క్రికెటే. మైదానంలో ఆటగాళ్ల స్ఫూర్తి అలాగే ఉంటుంది" అని పేర్కొన్నాడు. కాగా పటౌడీ పేరును తొలగించడంపై ఈసీబీపై విమర్శలు వచ్చాయి. ఈ నేపథ్యంలో బీసీసీఐ, టీమిండియా లెజెండరీ బ్యాటర్ సచిన్ టెండుల్కర్ విజ్ఞప్తి నేపథ్యంలో.. భారత్– ఇంగ్లండ్ టెస్టు సిరీస్ గెలిచిన కెప్టెన్‌కు పటౌడీ పేరిట పతకం అందించాలని ఈసీబీ నిర్ణయించింది.



## బికినీ సూట్‌లో గ్లామర్‌తో మతిపోగొడుతున్న ప్రగ్యా జైస్వాల్



## థగ్ లైఫ్ రిలీజ్ చేయాల్సిందే.. కర్నాటకకు సుప్రీంకోర్టు ఆదేశాలు

న్యూఢిల్లీ: కమల్‌హాసన్ నటించిన థగ్ లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయాల్సిందే అని, అది ప్రభుత్వ బాధ్యత అని సుప్రీంకోర్టు తెలిపింది. ఈ నేపథ్యంలో అత్యున్నత న్యాయస్థానం ఆదేశాలు జారీ చేసింది. ఫిల్మ్‌ను రిలీజ్ చేయాల్సిన బాధ్యత రాష్ట్రానిదే అని కోర్టు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటామని బెదిరిస్తున్న వారిని నియంత్రించాలని, దీనిపై యాక్షన్ ప్లాన్ రూపొందించాలని సుప్రీంకోర్టు తెలిపింది. జస్టిస్ ఉజ్జల్ భుయాన్, మన్మోహన్‌లతో కూడిన ధర్మాసనం ఈ కేసును విచారించింది. తమిళం నుంచే కన్నడ భాష పుట్టినట్లు ఫిల్మ్ స్టార్ కమల్‌హాసన్ ఇటీవల వ్యాఖ్యలు చేయడంతో వివాదం మొదలైంది. దీంతో అతను నటించిన థగ్‌లైఫ్ సినిమాను కర్నాటకలో రిలీజ్ చేయకుండా అడ్డుకున్నారు. దీన్ని వ్యతిరేకిస్తూ కమల్‌హాసన్ కోర్టును ఆశ్రయించారు. సుప్రీం చివాట్లతో దిగివచ్చిన కర్నాటక ప్రభుత్వం నిరసనకారులపై చర్యలు తీసుకోనున్నట్లు చెప్పింది. సినిమా రిలీజ్‌ను అడ్డుకుంటున్నవారికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. సుప్రీం తీర్పుతో సంతృప్తి చెందానని, కేసును మూసివేస్తున్నట్లు కమల్ తెలిపారు. కేసు వాదనల సమయంలో కర్నాటక సర్కారు ఇచ్చిన హామీలను ధర్మాసనం ఆలకించింది. ఒకవేళ ఎవరైనా సినిమాను అడ్డుకుంటే వారిపై కర్నాటక సర్కారు తీవ్ర చర్యలు తీసుకుంటుందని సుప్రీం తెలిపింది. ఒకవేళ థగ్‌లైఫ్ సినిమా రిలీజైతే .. థియేటర్లకు రక్షణ కల్పించనున్నట్లు కర్నాటక ప్రభుత్వం కోర్టు చెప్పింది. జూన్ 5వ తేదీన థగ్‌లైఫ్ సినిమా రిలీజ్ కావాల్సి ఉంది. కానీ వివాదం వల్ల కర్నాటకలో ఆ ఫిల్మ్‌ను బ్యాన్ చేశారు.

## యంగ్ హీరో తేజ సజ్జా అరుదైన ఘనత



యంగ్ హీరో తేజ సజ్జా తన సినీ ప్రస్థానంలో అరుదైన ఘనతను సాధించారు. బాల నటుడిగా టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన తేజ.. చూడాలని వుంది, రాజకుమారుడు, కలిసుందాం రా, ఇంద్ర వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాల్లో తన నటనతో గుర్తింపు పొందారు. 2005లో వచ్చిన బోన్సాయ్ చిత్రానికి ఉత్తమ బాల నటుడిగా నంది అవార్డు అందుకుని తన టాలెంట్‌ను నిరూపించుకున్నారు. ఇప్పుడు హీరోగా కూడా అదే స్థాయిలో విశేష గుర్తింపు పొందుతున్నారు. హనుమాన్ చిత్రంతో పాన్ ఇండియా స్థాయిలో అభిమానాన్ని సంపాదించిన తేజ సజ్జా, మరో ప్రతిష్టాత్మక అవార్డు తన ఖాతాలో వేసుకున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2014 నుండి 2024 మధ్య విడుదలైన సినిమాలకు గద్దర్ సినీ పురస్కారాలను ప్రదానం చేసింది. అందులో భాగంగా, 2023కి గాను ఉత్తమ ద్వితీయ చిత్రం (బెస్ట్ సెకండ్ ఫిల్మ్) విభాగంలో తేజసజ్జా హనుమాన్ చిత్రం అవార్డును గెలుచుకుంది. బాల నటుడిగా నంది అవార్డు, హీరోగా గద్దర్ పురస్కారం అందుకొని అరుదైన రికార్డు సాధించిన నటుడిగా నిలిచారు. ప్రస్తుతం తేజ మరో సూపర్ హీరో మూవీ మిరాయ్ తో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు అద్భుత స్పందన లభిస్తోంది. హనుమాన్ తరువాత తేజ నుంచి వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.

## ఆంధ్రప్రదేశ్‌లో 'కుబేర' టికెట్ ధరల పెంపు




శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కుబేర. తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సినిమా టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.75 (జీఎస్టీ అదనం) వరకు టికెట్ ధరలు పెంచుకోవచ్చు. పెరిగిన ధరలను బట్టి చూసుకుంటే.. మల్టిప్లెక్స్‌లలో అయితే రూ. 270, సింగిల్ స్క్రీన్స్‌లలో రూ. 240 వరకు టికెట్ ధర ఉండబోతుంది. ఈ పెరిగిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల పాటు అమలులో ఉంటాయి. దాదాపు 3 గంటల రన్‌టైంతో వస్తున్న ఈ చిత్రంపై తెలుగుతో పాటు తమిళంలో భారీ అంచనాలు ఉన్నాయి.



## అప్పట్లో తెలుగులో ఓ మూవీ.. ఇప్పుడు రీఎంట్రీ ఇస్తానంటున్న బ్యూటీ

ఒకప్పుడు సౌత్ సినిమాలంటే చిన్నచూపు ఉండేది కానీ ఇప్పుడు దక్షిణాది చిత్రాలు దేశాన్నే ఏలుతున్నాయి. ఖండాలు దాటి ప్రపంచ సినిమాను తమవైపు తిప్పుకునేలా చేస్తున్నాయి. అందుకే సౌత్ సినిమాలు చేయడానికి హీరోయిన్లు కూడా నూతన ఉత్సాహం చూపిస్తున్నారు. హిందీ బిగ్‌బాస్ 18 ఫేమ్, హీరోయిన్ యామిని మల్హోత్రా కూడా దక్షిణాదిన రీఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. దంత వైద్యురాలు అయిన యామిని తెలుగులో చుట్టాలబ్బాయి సినిమాలో ఓ కీలక పాత్ర చేసింది. తాజాగా బాలీవుడ్ బబుల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో యామిని మాట్లాడుతూ.. నేడు సౌత్‌లో చెప్తున్న కథలు ఎంతో ప్రాధాన్యత సంతరించుకున్నాయి. అక్కడి కథలు, స్క్రీన్‌ప్లే, విజన్ కూడా అన్నీ కూడా ప్రత్యేకంగా ఉంటాయి. బలమైన పాత్రలే ఎక్కువగా కనిపిస్తాయి. కాబట్టి సౌత్‌లోకి మరోసారి ప్రవేశించడానికి ఇదే సరైన సమయం అని నాకనిపిస్తోంది. తెలుగులో, పంజాబీలో చేసిన సినిమాలు రెండూ ఒకేరోజు విడుదలైనప్పుడు చాలా ఎగ్జయిట్ అయ్యాను. అయితే అప్పుడు పంజాబీ సినిమాపైనే ఎక్కువ మొగ్గు చూపాను. ఎందుకంటే ఆ భాష నాకు కంఫర్టబుల్‌గా అనిపించేది. తెలిసినవాళ్లు కూడా ఉండటంతో ఇక్కడ ఎదగడం ఈజీ అనుకున్నాను. భాష అడ్డంకి అనుకున్నాను. కానీ అది నిజం కాదని అనుభవంతో తెలుసుకున్నాను అని యామిని చెప్పుకొచ్చింది. ఈ బ్యూటీ 'చిల్ మార్ నా బ్రో' మూవీతో ఇటీవలే బాలీవుడ్‌లో అడుగుపెట్టింది.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.